sunday magazine

ఈ జోడీ సూపర్ హిట్

mohan PUBLICATIONS
Granthanidhi. blogspot.in
ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆరోగ్యాది అనేక విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్
FB@mohanpublications
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం - 533 101.
Mohanpublications.com
SUNDAY SPECIAL MAGAZINES
గ్రంథనిధి

ముచ్చటగా 3 తరాల బంధం
'హోమియోకేర్'తో
మా అనుబంధం
'కీళ్ళనొప్పుల' నివారణకు
కాన్‌స్టిట్యూషనల్ హోమియోపతి
సరైనది.

HOMEOCARE INTERNATIONAL
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్
వరల్డ్-క్లాస్ హోమియోపతి

టోల్ ఫ్రీ 1800 108 1212
కన్సల్టేషన్ ఉచితం 955 000 1199
/homeocareint | www.homeocare.in

ఆర్థోపెడిక్స్‌లో మా అడ్వాన్స్‌డ్ స్పెషాలిటీ చికిత్సలు:
ఆస్టియో ఆర్థరైటిస్ | రుమటాయిడ్ ఆర్థరైటిస్ | గౌటీ ఆర్థరైటిస్ | సోరియాటిక్ ఆర్థరైటిస్
మడమ నొప్పి | కీళ్ళ నొప్పులు | స్పాండిలోసిస్ | డిస్క్ సమస్యలు

హైదరాబాద్ (అబిడ్స్, బేగంపేట్, దిల్‌సుఖ్‌నగర్, జూబ్లీ హిల్స్, కూకట్‌పల్లి, మాసబ్ ట్యాంక్, మియాపూర్), హనుమకొండ, కరీంనగర్, నిజామాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్ణాటక | తమిళనాడు | పుదుచ్చేరి

అక్కడ సీన్ పండుతుందంతే..

ఫిల్మ్‌నగర్

సినిమాకు, రైలుకు ఉన్న 'బంధం' ఇప్పటిది కాదు. ఎన్నో సీన్లు రైల్వేస్టేషన్లలో రక్తికట్టించాయి. హీరో హీరోయిన్లు కలవాలన్నా, విడిపోవాలన్నా... డాన్స్ చేయాలన్నా, ఫైట్ చేయాలన్నా... 'రైలు', రైల్వేస్టేషన్‌ను మించిన కాంబినేషన్ మరొకటి లేదు. రైల్వే ప్లాట్‌ఫామ్ మీదే కథ ముగిసిన సినిమాలు లెక్కలేనన్ని ఉన్నాయి. 'చయ్య చయ్య' పాట నుంచి 'చెన్నై ఎక్స్‌ప్రెస్' దాకా... 'జబ్ వియ్ మెట్' నుంచి 'యే జవానీ హై దివానీ' దాకా ఎవర్‌గ్రీన్ సీన్లు ఎన్నో ఉన్నాయి. 'దిల్‌వాలే దుల్హనియా లేజాయెంగే'లోని షారుక్, కాజల్ ట్రెయిన్ సీన్‌కు ఇప్పటిదాకా బాలీవుడ్‌లో లెక్కలేనన్ని కాపీలు కూడా వచ్చాయి. తాజాగా చేతన్ భగత్ నవల 'హాఫ్ గర్ల్‌ఫ్రెండ్' ఆధారంగా బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న సినిమాకు సంబంధించిన ఒక ఫోటోను ట్విట్టర్లో పోస్ట్ చేశాడు అర్జున్‌కపూర్. అందులో శ్రద్ధాకపూర్ రైలులో నిల్చుని ఉంటే అర్జున్‌కపూర్ ప్లాట్‌ఫామ్‌పై పరుగెడుతూ కనిపిస్తున్నాడు. అంటే మరో ఆసక్తికరమైన రైల్‌సీన్ వచ్చేస్తోందన్నమాట.



ఇండెక్స్

ఉత్సవం 4
బంగారు బతుకమ్మ ఉయ్యాలో...

నా పాట 6
చిర్రావూరి విజయ్‌కుమార్

క్రైమ్ కహానీ 14
పాపం పసివాడు

ఇంటెక్ 16
ప్రత్యేకత చూపిస్తాయి...

కేరింత 18
నీ ఇల్లు బండగుండ...

కవర్‌స్టోరీ 8
ఈ జోడీ సూపర్‌హిట్

అవీ ఇవీ 20
రైస్ ఆర్ట్

ఈవారం కవిత 23
ఈ నగరానికేమయింది!

ఈవారం కథ 26
సేద్దెగాడు

కొత్త పుస్తకాలు 30
నది పుట్టిన గొంతుక, విశాలాంధ్రము

ఫుడ్‌కోర్ట్ 32
పండగ స్పెషల్స్

ఆదివారం ఆంధ్రజ్యోతి

9 అక్టోబర్ 2016

ఇన్‌బాక్స్

కొత్తన్నాలు బాగున్నాయి

ఈ వారం కవర్‌స్టోరీ 'కొత్తన్నాలు' చాలా ఉపయోగకరంగా ఉంది. జంక్ ఫుడ్‌కు అలవాటు పడి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్న వారికి ఈ కొత్తన్నాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి అనేక పోషకాలను అందించడమే కాకుండా మధుమేహం వంటి వ్యాధులతో బాధపడుతున్నవారికి మందుగా కూడా ఉపయోగపడతాయని వివరించిన తీరు అభినందనీయం.

- అబ్దుల్ రహమాన్, జనగాం

•••

ఆరోగ్యానికి మించిన మిత్రుడు, అనారోగ్యానికి మించిన శత్రువు లేడు. 'కొత్తన్నాలు', చిరుధాన్యాలతో ఆరోగ్యం గురించి చాలా విషయాలను తెలుసుకున్నాం. సుష్టుగా అన్నం తింటేనే కడుపు నిండినట్టు భావించేవారు ఎందరో. షుగర్‌ని తెచ్చిపెట్టే అన్నం కంటే ఈ కొత్తన్నాలు ఎంతో మేలని వివరించిన విధానం బాగుంది.

- వై. హేమబిందు, జోర్నకల్

నేటి పరిస్థితికి నిలువుటద్దం

'అమరావతి' కథలో సమయస్ఫూర్తి చాలా బావుంది. భావోద్వేగాలను రెచ్చగొట్టి నిర్మించే ఉద్యమాలకు, ఆలోచన లేకుండా ఆవేశమే ప్రేరణగా బలయ్యే అమాయకులు తాత్కాలికంగా అమరవీరులు అయినా శాశ్వతంగా బలిపశువులే. వాళ్ల బల్లె, వారిమీద ఆధారపడిన వారిని కూడా వాయిదాల వారీగా బలికి అర్పిస్తున్నారు. అయితే కథకుడు ఆశించినట్టుగా నిరంతర బాధ్యతతో పేదప్రజల ఆరోగ్యం విషయంలో ఈనాటి డాక్టర్లు సానుభూతితో స్పందించే పరిస్థితి ఉందా?.. అన్నదే ప్రశ్న.

- పి. రామకృష్ణ, పోరంకి

•••

'నా ఇటుక నా అమరావతి' అంటూ కథను మొదలుపెట్టి, రాజధాని నిర్మాణంలో బలిఅవుతున్న పేదల బతుకులను స్పర్శించిన తీరు బాగుంది. ప్రతి పౌరుడికి సామాజిక బాధ్యతను గుర్తుచేసేలా కథలో నిగూఢంగా చక్కని సందేశం ఇచ్చారు. రచయిత డా. మనోహర్‌గారికి కృతజ్ఞతలు.

- ఎం. సుధీర్‌బాబు, ఈమెయిల్

•••

'అమరావతి' కథ చాలా బాగుంది. మంచికథలకు ఆదివారం ఆంధ్రజ్యోతి నిలయమని ఈ కథ ద్వారా మరోసారి నిరూపించారు. ఉద్యమాలకు ఊపిరిని బలి చేసేది పేదప్రజలైతే, ఫలాలను, హోదాలను అనుభవించేది రాజకీయ నాయకులు. ఆలోచింపజేసే కథ రాసిన మనోహర్‌గారికి మా అభినందనలు.

- మార్టూర్ అజయ్‌కుమార్, రామచంద్రాపురం

కదిలించిన కవిత

ఈ వారం కవిత 'ఆకాశం కొత్తగా ఇప్పుడు' ఆలోచింపజేసింది. 'అది' శబ్దం గురించి యార్లగడ్డ రాఘవేంద్రరావు శిల్పీకరించిన తీరు అద్భుతం. అది ఆదిశబ్దమైంది, అనంతమైన ఆకాశమైంది, అంతులేని ఆవేదనగా మిగిలింది. చివరికి నన్ను అనాథలా ఇలా వదిలేసింది. లోలోపల దాగున్న భావోద్వేగాల్ని కదిలించిన రచయితకు ధన్యవాదాలు.

- కందాళై రాఘవాచార్య, హైదరాబాద్

'ఎందుకు' బహుబాగు

'ఎందుకు' శీర్షికలో వస్తున్న అంశాలు ఆసక్తికరంగా ఉండడమే కాదు ఎన్నో కొత్త విషయాలను తెలియజేస్తున్నాయి. బాటిల్‌లో పెట్రోలు ఎందుకు పోయరో తెలుసుకొని ఆశ్చర్యపోయాం. మంచి సమాచారాన్ని అందించారు. అలాగే స్కూల్ బస్సులకు పసుపు రంగు ఎందుకు వేస్తారో తెలుసుకున్నాం. ఈ విషయాన్ని ఎవరు, ఎప్పుడు చట్టబద్ధం చేశారో కూడా తెలిపినందుకు ధన్యవాదాలు.

- కె. శివకృష్ణ, విజయపురి; **పి. లక్ష్మణరావు,** వినుకొండ

ఆయనకే సాధ్యం

'సరసి' కార్టూన్లతో పుస్తకం వచ్చిందని తెలుసుకొని సంతోషించాం. 'అచ్చమైన తెలుగు హాస్యం' శీర్షికతో 'మనమీదేనర్రోయ్' పుస్తకంపై ఇచ్చిన సమీక్ష బాగుంది. అసభ్యత, అశ్లీలత లేకుండా నవ్వించగలగడం 'సరసి' గారికే సాధ్యం. 'గే యానిమల్స్' వ్యాసం బాగుంది. జంతువుల్లో కూడా ఇలాంటి విచిత్ర ధోరణి ఉంటుందని సవివరంగా వివరించారు.

- ములుకూరి వెంకట్, కాకినాడ

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. sunday.aj@gmail.com కి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.

బంగారు బతుకమ్మ ఉయ్యాలో...

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...
బంగారు బతుకమ్మ ఉయ్యాలో...
ఆనాటి కాలాన ఉయ్యాలో...
ధర్మాంగుడను రాజు ఉయ్యాలో...
ఆ రాజు భార్యయు ఉయ్యాలో...
అతి సత్యవతి యంద్రు ఉయ్యాలో...
నూరు నోములు నోమి ఉయ్యాలో,..
నూరు మందిని గాంచె ఉయ్యాలో...
వారు శూరులయ్యి ఉయ్యాలో...
వైరులచె హతమైరి ఉయ్యాలో...

•••

శ్రీ లక్ష్మి నీ మహిమలూ గౌరమ్మ
చిత్రమై తోచునమ్మా గౌరమ్మ
భారతి దేవివై బ్రహ్మకిల్లాలివై
పార్వతీ దేవివై పరమేశు రాణివై
పరగ శ్రీలక్ష్మివయ్యూ గౌరమ్మా
భార్యవైతివి హరికినీ గౌరమ్మా

•••

పూలతో దేవతలను కొలవడం తెలుసుగానీ పూలనే దేవతగా కొలవడం ఒక్క బతుకమ్మ పండగలోనే జరుగుతుంది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండగ ఇది. తొమ్మిది రోజుల బతుకమ్మ పండగలో మొదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. తాంబాలంలో తంగేడుపూలు, గునుగుపూలు, ఇతర పూలతో బతుకమ్మను అందంగా పేర్చి దాని మధ్యలో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి, అగరొత్తులు ముట్టించి, దీపాలతో పూజించిన తర్వాత ఊరిలో నాలుగుకూడళ్ల మధ్య, చెరువు ఒడ్డున బతుకమ్మలను ఉంచి వాటి చుట్టూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ పాటలు పాడతారు. ఆ పాటల్లో ఏదో ఒక కథ ఉంటుంది.

రామ రామ రామ ఉయ్యాలో...
రామనే శ్రీరామ ఉయ్యాలో...
రామ రామ నంది ఉయ్యాలో...
రాగమెత్తారాదు ఉయ్యాలో...
......
పెద్దోడు రామన్న ఉయ్యాలో...
బుద్ధిమంతుడానీ ఉయ్యాలో...

•••

చిత్తూ చిత్తూల బొమ్మ శివుడీ ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన
రాగీ బిందె దీస్క రమణీ నీళ్లాకు బోతే
రాములోరు ఎదురాయెనమ్మో ఈ వాడలోన
ముత్యాల బిందె దీస్క ముదితా నీళ్లాకు బోతే
ముద్దు కృష్ణుడెదురాయెనమ్మో ఈ వాడలోన

•••

ఇలాంటి అనేక పాటలతో ఆ ప్రాంతమంతా సందడి సందడిగా అత్యంత రమణీయంగా కనిపిస్తుంది. తెలంగాణలో చాలాచోట్ల బతుకమ్మ పండగ తొమ్మిదిరోజులు జరిగితే కరీంనగర్ జిల్లాలోని మెట్‌పల్లి ప్రాంతంలో ఇందుకు భిన్నంగా బతుకమ్మ పండుగను పదకొండు రోజుల పాటు జరుపుకుంటారు. విజయ దశమి మరుసటి రోజు బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని నిర్వహిస్తారు. జిల్లాలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, చందుర్తి మండలాలతో పాటు ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్, నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాల్లో ఇటువంటి సంప్రదాయం ఉంది. దానికి కారణం- బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని తిలకించడానికి బంధుగణంతో పాటు ఇంటి ఆడబిడ్డలను సైతం పిలుచుకుంటారు. అన్ని ప్రాంతాల్లోనూ ఒకే రోజు సంబరాలు జరగడం వల్ల పెళ్లయి అత్తగారింట్లో ఉంటున్న తమ ఇంటి ఆడబిడ్డలు పుట్టినూర్లో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఇబ్బందికరంగా ఉండేది. ఇటువంటి ఇబ్బందులను ఎదుర్కొన్న పలు సంస్థానాధీశులు, జమీందార్ల కుటుంబాలు తమ ఆడబిడ్డలు పుట్టింట్లో జరిగే ఉత్సవాల్లో పాల్గొనడానికి అనుగుణంగా మెట్‌పల్లి ప్రాంతంలో పదకొండు రోజుల పాటు ఉత్సవాలు జరిపి విజయదశమి మరుసటి రోజున నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవడానికి నిర్ణయించారనే కథనం ప్రచారంలో ఉంది. అప్పటి నుంచి ఈ సాంప్రదాయం ఆనవాయితీగా కొనసాగుతోందని అంటారు.

వేములవాడలో ఏడురోజులే ...

తెలంగాణాలో అతిపెద్ద పుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న వేములవాడ పట్టణంలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అమ్మవారి అవతారాలలో సప్తమాతృకలు, నవదుర్గలు రెండూ ఉండగా బతుకమ్మ పండుగకు సంబంధించి సప్తమాతృకా విధానాన్ని వేములవాడలో అవలంబిస్తున్నారు. సప్తమాతృకలలో బ్రాహ్మి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి అవతారాలుంటాయి. ఆలయ పునర్నిర్మాణానికి ముందు అక్కడ సప్తమాతృకల విగ్రహాలు

ఉండేవని కూడా చెబుతారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయ దశమి రోజున మూలవిరాట్టులకు పూజలు నిర్వహించాల్సి ఉండడం కూడా ఇక్కడ ఏడవ రోజునే సద్దుల బతుకమ్మ ఉత్సవాలు జరుపుకోవడానికి కారణంగా చెబుతారు.

మగాళ్లు ఆడే బతుకమ్మ...

బతుకమ్మ అంటే ఆడపడుచుల పండుగ అనీ, అది మహిళలకే పరిమితమని అందరూ భావిస్తారు. అయితే హుస్నాబాద్ మండలం అక్కన్నపేట, తోటపల్లి, గాంధీనగర్ గ్రామాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా బతుకమ్మ ఆట ఆడుతుంటారు. ప్రతి సంవత్సరం మహిళలతో సమానంగా బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది ఆటాడేందుకు నెత్తిన పెట్టుకుని వస్తుంటారు. ఇది ఆయా గ్రామాలలో తాతల కాలం నుంచి వస్తున్న సంప్రదాయమని చెపుతారు.

పూర్తి వర్షాధారంగా పంటలు సాగు చేసే ఈ గ్రామాల్లో మగవాళ్లు వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని శ్రావణ మాసం నుంచే వివిధ పూజలు చేస్తారు. శ్రావణ మాసంలో వర్షాల కోసం రామభజన చేస్తారు. కృష్ణాష్టమి, వినాయక చవితి సందర్భంగా కూడా వర్షాల కోసం వీరు పూజలు చేస్తారు. బతుకమ్మ పండుగ సమయంలో ఏపుగా ఎదిగిన పంటలు మంచి ఫలసాయం ఇవ్వాలని కోరుతూ ఈ ప్రాంత పురుషులు బతుకమ్మ పండుగలో పాల్గొంటారని ప్రచారంలో ఉంది. అక్కన్నపేటలో బతుకమ్మ ఆటను తొలుత రామభజనతో మొదలు పెట్టి సుమారు రెండు గంటల పాటు మహిళలతో సమానంగా బతుకమ్మ ఆడుతారు. వీరి ఆటను చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల వారు కూడా తరలి వస్తుంటారు.

- జయంత్, ఆంధ్రజ్యోతి, కరీంనగర్.

పద్మాక్షీ ఆలయం..
పూల వనం

అదొక పూల జాతర... రంగుల హరివిల్లు... పాటల పల్లకీ.. సప్త వర్ణ శోభితమై తీరొక్క పూలతో భూ తల్లి మీద వేసిన సింగిడి.. ఒక్కసారిగా పూల వనం నగరానికొచ్చిన సంబురం. చప్పట్లే వాయిద్యాలై ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనిస్తాయి. బతుకమ్మ పండగ రోజుల్లో హన్మకొండ పద్మాక్షి ఆలయ సమీపంలో కనిపించే అపురూప దృశ్యం ఇది. తెలంగాణ జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా అత్యంత వైభవంగా ఇక్కడ వేడుక జరుగుతుంది. ఏకంగా 50 వేలకు మందికి పైగా మహిళలు ఇక్కడ సద్దుల బతుకమ్మకు హాజరవుతారు. చారిత్రక వేయి స్థంభాల గుడి ఆవరణలో మొదటి రోజు బతుకమ్మ జరిపితే, చివరి రోజు సద్దుల బతుకమ్మను హన్మకొండలోని పద్మాక్షి ఆలయం ఎదుట పెద్ద ఎత్తున జరుపుతారు.

సెలబ్రిటీల తాకిడి..

పద్మాక్షి ఆలయ సమీపంలో జరిగే బతుకమ్మ వేడుకలకు ప్రతీసారి సెలబ్రిటీల తాకిడి ఎక్కువగా ఉంటుంది. గతంలో జాగృతి కవిత, సినీ నటీ, మాజీ ఎంపీ విజయశాంతి, సింధుతులాని, ప్రజా గాయకురాలు విమలక్క, ప్రజాగాయకుడు గద్దర్, సినీనటుడు నారాయణమూర్తి తదితరులు ఇక్కడి వేడుకల్లో పాల్గొని ఆనందించారు. విదేశాల్లో ఉన్న మహిళలు సైతం పద్మాక్షి వేడుకల్లో భాగస్వాములయ్యేందుకు ప్రత్యేకంగా ఇక్కడికి వస్తుంటారు.

ఆధునిక కాలానికి అనుగుణంగా కొంతమంది యువతులు రికార్డు చేసిన బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తారు. ఇటీవల మరికొన్ని మార్పులు కనబడుతున్నాయి. చప్పట్లకు బదులు యువతులు కోలాటం ఆడుతున్నారు. దాండియా లాంటి నృత్యాలు బతుకమ్మ పండుగలోనూ కనిపిస్తున్నాయి. బతుకమ్మలను మధ్యలో ఉంచి ఈ నృత్యాలు చేస్తున్నారు. నిమజ్జనం అనంతరం తాము బతుకమ్మతో పాటు తీసుకొచ్చిన వాయనాలు (రకరకాల ధాన్యాలతో చేసిన పొడులు...వీటినే సత్తులు అంటారు) పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. ముఖ్యంగా పప్పు దినుసులతో తయారు చేసిన ముద్దలను అందించుకుంటారు. పరస్పరం ఆలింగనం చేసుకుంటారు. ఒకరి మంగళ సూత్రాలకు మరొకరు కుంకుమ రాసి అందరి బతుకులు బాగుండాలని బతుకమ్మను వేడుకుంటారు.

- చిలుముల్ల సుధాకర్, ఆంధ్రజ్యోతి, వరంగల్

రాసే పాటలో ఆంగ్ల పదాలను చొప్పించి కూడా శ్రోతకు అచ్చమైన తెలుగు పాట వింటున్న అనుభూతి కలిగించగల నేర్పరి **చిర్రావూరి విజయ్‌కుమార్**. అందుకు ఉదాహరణలే ఈ వారం ఆయన మనతో పంచుకున్న పాటల నేపథ్యాలు. దర్శకుడు వివరించిన దృశ్యానికి మల్లెలూ, కనకాంబరాలూ, దవనం కలగలిపి అల్లినట్టు లలిత లలితమైన పదాలతో పాటలల్లి పరిమళం జోడిస్తారు విజయ్‌కుమార్. వెండి వెన్నెల తోటలో ఊయలలూగించే వీనుల విందైన మెలోడీ పాటలతో పాటు, స్టెప్పులు వేయించే ఊర మాస్ పాటల విశేషాలను కూడా వివరించారు. అంతేనా "కలంతో కలల తోటలో విహ రింపజేయగలను, లోలోపల దాగున్న కళలను బయటికి తీయగలను" అని చెబుతున్న ఆయన అనుభవాలే ఈ వారం 'నా పాట'

నా పాట...23

మిల మిల మెరిసే మగువా..

1994లో మధ్యప్రదేశ్‌లో టైపిస్టుగా ఉద్యోగం చేసేవాడిని. సినిమాల్లో పాటలు రాయాలనే కోరికతో 150 పాటలు రాసుకొని హైద్రాబాద్‌కు వచ్చాను. వారం రోజుల పాటు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో తిరిగి వెళ్లిపోయాను. మళ్లీ 1996లో వచ్చాను. అప్పుడు కృష్ణారెడ్డిగారి 'ఎగిరే పావురమా..' సినిమా షూటింగ్ సారథి స్టూడియోలో జరుగుతోంది. 'దిస్ ఇజ్ ద రిథమ్ ఆఫ్ ద లైఫ్..' పాట తీస్తున్నారాయన. ఆయన్ని కలిసి ఒక్క పాట రాసే అవకాశం ఇవ్వమని అడిగాను. ఆయన 'మాకు సీతారామశాస్త్రిగారు, వేటూరిగారు, భువనచంద్రగారు వీళ్లు మాత్రమే రాస్తారు. లేదంటే చంద్రబోస్‌గారు రాస్తారు. వేరేవాళ్లని తీసుకోం' అన్నారు. కనీసం ఒక్క పాట వినండి అని అడిగాను. ఆయన టైం లేదన్నారు. సరే ఎప్పుడు రమ్మంటారు అని అడిగాను. రెండేళ్లు పోయాక కనిపించమన్నారు. నేను అప్పుడే నిశ్చయించుకున్నాను ఎలాగైనా ఈ రెండేళ్లలో ఒక్క పాటైనా రాసి వెళ్లి కలవాలి అని. అదృష్టవశాత్తూ శివనాగేశ్వరరావుగారి 'ఓ పనై పోతుంది బాబూ' సినిమాలో మొదటి అవకాశం దక్కింది. అందులో

ఓం నమః డిస్కో..
ఇంగ్లీషు పిక్చర్ చూస్కో..

అనే పాట రాశాను. ఆ తర్వాత 'యమహో యమః','మనసున్న మారాజు' సినిమాలకు పాటలు రాశాను. మద్రాసులో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం థియేటర్‌లో రికార్డింగ్ జరుగుతుండగా కృష్ణారెడ్డిగారు అక్కడికి వచ్చారు. మళ్లీ వెళ్లి కలిశాను. ఆయన గుర్తుపట్టి ఏం చేస్తున్నారని అడిగారు. నేనిలా పాటలు రాశానండి ఒక్క అవకాశం ఉంటే చూడండి అని అడిగాను. ఆయన నిర్మొహమాటంగా "లేదండి మాకు మ్యూజిక్ చాలా ముఖ్యం. నా సినిమాల్లో కథకి ఎంత ప్రాముఖ్యం ఉంటుందో, పాటలకు అంతే ప్రాధాన్యం ఇస్తాను. మీరు ఇది నా పాట అని చెప్పుకునేలా ఒక్క హిట్ కొట్టి రండి. అవకాశం ఇస్తాను" అన్నారు. మరో మూడేళ్లకు 'పెళ్లాం ఊరెళ్లితే' సినిమా సమయంలో మణిశర్మగారి థియేటర్‌కు వెళ్తున్న కృష్ణారెడ్డిగారిని చూసి మరోసారి కలిశాను. మళ్లీ అదే ప్రశ్న 'ఏం చేస్తున్నారు' అని అడిగారు. 'తప్పు చేసి పప్పు కూడు', 'స్నేహమంటే ఇదేరా!', 'ఖడ్గం' సినిమాలకు పాటలు రాశానండి అని చెప్పాను.

పాటల పేర్లు చెబితే ఇస్తారో ఇవ్వరో అనే భయంతో పాటలు చెప్పలేదు. ఆయన చాలా మంచి సినిమాలకు రాశారండి అని మెచ్చుకొన్నారు. "చంద్రబోస్‌గారిలా నోట్స్ రాసుకోవడం మీకూ అలవాటు ఉంటే, నోట్స్ రాసి చూపించండి.. హీరోయిన్‌ను ఫోటో తీస్తూ ఆమె అందాన్ని వర్ణిస్తూ హీరో పాడే ఒక పాట కావాలి. నీ నవ్వుకోసం ప్రామిస్ కంపెనీ ప్రామిస్ చేస్తుందేమో అని పొగుడుతున్నట్టుగా కంపెనీల పేర్లు, బ్రాండ్లు వచ్చేలా మెలోడీయస్‌గా ఉండాలి" అని చెప్పారు. రెండు రోజులు టైం అడిగాను. తర్వాతి రోజే మూడు పేజీలు రాసుకొని వెళ్లి చూపించాను.

ఎస్.వి.కృష్ణారెడ్డి

మిల మిల మెరిసే మగువా.. నువు మేనక చెల్లెలివా..
నిగ నిగ లాడే బామా.. నువు లేత పసిడి బొమ్మా..
గడసరి పలుకుల గువ్వా.. నువు మదనుడి మరదలివా..
గుబ గుబ లాడేను ఊటీ.. నిను చూసి అయ్యో రామా..

అని సాగే పాట అది. అప్పటిదాకా రచయితలు అమ్మాయి అందాన్ని వర్ణిస్తూ బ్రహ్మ ఎంత కష్టపడి నిన్ను ఇంత అందంగా మలిచాడో.. అని రాసేవారు. అయితే ఎప్పుడూ ప్రత్యేకత కోసం పరితపించే వ్యక్తిని నేను. అదే నా బలం, బలహీనత. అలాగని ప్రత్యేకత కోసం లేనిది ఉన్నట్టుగా రాయలేను. నిజానికి కాలంతో పాటే బ్రహ్మలు కూడా మారుతూ ఉంటారు. అలా మనకు ఎందరో బ్రహ్మలు ఉన్నారు. ఆ విషయాన్ని తెలుపుతూ..

మణిశర్మ

నవ నవ లాడేలా.. నవబ్రహ్మలు చేరి..
తన్మయమై నిన్ను చేశారే కోరి..
పలుకే వినినా.. తేనే చినబోవు..
సొగసే కనినా.. తూర్పుకు మతిపోవు..

పాట చదవగానే ఆయనకు ఎంతగానో నచ్చింది. 'నీ దగ్గర

సరస్వతి పుష్కలంగా ఉంది' అని మెచ్చుకొని మణిశర్మగారి దగ్గరకి తీసుకెళ్లారు. అంతకుముందే మణిశర్మగారు సంగీత దర్శకత్వం వహించిన 'బాబీ' సినిమాకు రాశాను. మొదట పాట మొత్తం పూర్తిగా తెలుగులో రాశాను. అయితే కృష్ణారెడ్డిగారు "పూర్తిగా తెలుగులో ఉండాలి నిజమే కాని మన సినిమాకు ఫ్యామిలీస్‌తో పాటు మాస్, యూత్ కూడా వస్తారు. చదువుకున్నవాళ్లు కూడా ఉంటారు కాబట్టి కొన్ని ఇంగ్లీషు పదాలు కలపండి" అన్నారు. దాంతో


వేణు

కలరే చూసేనంటే ఏషియన్..
రిస్టే చూసేనంటే టైటాన్..
నీకై లక్షలుంచి పోవా వాకిట్లో..
నడకే చూసేనంటే బాటా..
పరుగే చూసేనంటే స్కూటీ..
సంతోషించి ఇచ్చుకోవా ఎంతైనా...

అని చేర్చాను. అవి ఇంగ్లీషు పదాలయినా అందరికీ తెలిసినవే. అందరికీ నచ్చిందా పాట. సినిమాతో పాటు ఆడియో కూడా సూపర్‌హిట్. ఆ సినిమా వందరోజుల ఫంక్షన్‌లో అశ్వినీదత్‌గారు, అరవింద్‌గారి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. అందులో చంద్రబోస్‌గారు, సుద్దాల అశోక్ తేజగారు, వేటూరిగారు కూడా పాటలు రాశారు. అలాంటి దిగ్గజాలతో కలిసి రాసే అదృష్టం నాకు త్వరగానే దక్కింది.

అతికష్టమైనా.. ఇష్టమైన పాట

'కళ్యాణ రాముడు' సినిమాలో నేను రాసిన పాట గురించి కూడా చెప్పాలి. అది చాలా భిన్నమైనది. ఈ సినిమా ఒక మలయాళ సినిమాకు రీమేక్. డైరెక్టర్ జి. రామ్‌ప్రసాద్‌గారు. దీంట్లో కథను మలుపు తిప్పేంత ప్రాధాన్యం ఉన్న పాటను రాసే అవకాశం నాకు వచ్చింది. బెల్లంకొండ సురేష్‌గారు పిలిచి సందర్భం చెప్పారు. "సినిమాలో ఉన్న దాదాపు 27 పాత్రలూ ఈ పాటను పాడతాయి. ఒక పదంతో అన్ని పాత్రలకూ లింక్ వేయాలి" అని చెప్పారు. మలయాళంలో తళంగుతూ.. తళంగుతూ అని వస్తుందని ఆ పాట వినిపించి ట్యూన్ ఇచ్చారు. 27 రోజులు కష్టపడితే చివరికి పాట సెట్ అయ్యింది.

ఆడుతు.. పాడుతు పనిచేస్తే.. అలసటే పరిగెట్టి పోతుంది..
ఇద్దరు దంపతులు జాబు చేస్తే.. లోటే పరిగెట్టి పరిగెట్టి పోతుంది..
ఊరికే రోజూ జిమ్ కెళ్తే బద్ధకమే పరిగెట్టి పరిగెట్టి పరిగెట్టి పోతుంది..

ఇలా పెరుగుతూ చివరి వ్యక్తి పాడేటప్పటికి 'పరిగెట్టి పరిగెట్టి' అని 27 సార్లు వస్తుంది. అలాగే సినిమాలో పాత్ర మనసత్వాన్ని బట్టి వాళ్లు పాడే బిట్ ఉంటుంది. జోష్ ఫుల్‌గా సాగే పాట ఇది. వినగానే అందరికీ నచ్చింది. పాట పూర్తవ్వగానే విషాదం జరుగుతుందని ఊహించనంతగా ప్రేక్షకులను లీనం చేసేస్తుంది. ఒక సినిమా వందరోజులు నడవడమే కష్టం అనుకుంటున్న సమయంలో వేణుగారికి అది వరుసగా మూడో వంద రోజుల సినిమా అయింది.

నా విజయం వెనుక ఆ నలుగురు!

ప్రతి మనిషి విజయం వెనక కనిపించని చేతులెన్నో ఆసరాగా ఉంటాయి. స్వతహాగా పైకి వచ్చానని ఎవ్వరు చెప్పినా ఎవరో ఒకరి సాయం లేకుండా అలా రావడం సాధ్యం కాదనే నా నమ్మకం. నాకు కాదంబరి కిరణ్‌కుమార్‌గారు సినిమాల్లో సెట్‌బాయ్‌గా మొదటి అవకాశం ఇచ్చారు. ఆయనే తీసుకెళ్లి వందేమాతరం శ్రీనివాస్‌గారికి పరిచయం చేశారు. శ్రీనివాస్‌గారు నాకు ఏకంగా ఆరు పాటలు రాసే అవకాశం ఇచ్చారు. ఆ రోజుల్లో వందేమాతరం శ్రీనివాస్‌గారంటే టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకరు. ఆయన అవకాశాలు ఇవ్వడం వల్లే నేడు విజయ్‌కుమార్ అంటే జనాలకి తెలిసింది. ఆత్రేయగారిలా నాకు కథ, మాటలు, పాటలు రాయాలని ఉండేది. అందుకే ఎల్బీ శ్రీరామ్‌గారి దగ్గర అసిస్టెంట్ చేరి ఏడాదిన్నర పనిచేశాను. మా చెల్లి పెళ్లికి ఆయన రెండు వేలు సాయం చేశారు. ఈరోజుల్లో అది తక్కువ కాని నేను అప్పుడున్న పరిస్థితుల్లో అది చాలా ఎక్కువ. అలాగే నన్ను తీసుకెళ్లి తన మనిషిగా కె. రాఘవేంద్రరావు గారికి పరిచయం చేసిన జె.కె. భారవిగారిని కూడా ఎప్పటికీ మర్చిపోలేను. నేనక్కడున్నా ఈ నలుగురు చేసిన సహాయాన్ని మాత్రం మరువను.

చిర్రావూరి విజయ్‌కుమార్- 98483 90749

- రాముడు

ఆయుర్వేదం ఒక అమృతం
తప్పక ఉపయోగించదగినది
ఎలాంటి దుష్ఫలితాలు లేవు
వెల రూ. 1575/-
100% శాకాహారము

తెల్ల మచ్చలు
తెల్లమచ్చలు శరీర రంగులోకి మారుతూ ప్రారంభమగును & మా నూతన పరిశోధనాత్మక మందుతో ఎప్పటికీ అవి కనిపించవు. పూర్తి చికిత్సకై ఫోన్ ద్వారా సంప్రదించండి.

శృంగార సమస్యలు
జీవితాన్ని అత్యంత ఆనందంగా గడపండి
• నపుంసకత్వం • శృంగారంపై అనాసక్తి • స్వప్న స్కలనం • పలుచనైన వీర్యం • శీఘ్రస్కలనం • అతిచిన్న పురుషాంగం (చిన్నది/ వంకర)

ఆకర్షణీయమైన వక్షోజాలు
మా ఆయుర్వేద చికిత్సని ఉపయోగించడం ద్వారా 28 రోజులలో వక్షోజాలు బాగా పెరిగి, అందంగా మరియు ఆకర్షణీయంగా తయారవుతాయి.

కీళ్ల నొప్పి
మీ రోజువారీ జీవిత గమనంలో నొప్పి ప్రభావం చూపుతుంది. మా చికిత్స పొంది ఆపరేషన్ లేని నొప్పి రహిత మార్గాలను కనుగొనండి.
*సత్వర ఉపశమనం *ఎలాంటి దుష్ఫలితాలు లేవు

మొలలు
మా చికిత్సతో దాని మూలాల నుండి మొలలు (రక్తం లేదా గాయం) నయం చేయబడతాయి. రక్తం కారడం మరియు పులిపురులు ఎండిపోయిన తర్వాత మూలాల నుండి రాలిపోతాయి.

వెంటనే సంప్రదించండి
08298246118
07369972856
07369972128

ఆచార్య బాలకృష్ణ... రెండేళ్ల క్రితం దాకా ఈ పేరు పెద్దగా ఎవరికీ తెలియదు. కొంతమందికి మాత్రం యోగా గురువు బాబా రామ్‌దేవ్‌కు సన్నిహితుడిగా మాత్రం తెలుసు. ఇటీవల 'ఫోర్బ్స్' ప్రకటించిన జాబితాలో ఆయన పేరు చూసి అంతా ఆశ్చర్యపోయారు. చాపకింద నీరులా మార్కెట్లోకి వచ్చి పెను ఉప్పెనలా మారిన 'పతంజలి' ఉత్పత్తుల వెనుక ఉన్నది ఆయనే. నాలుగేళ్ల క్రితం 450 కోట్ల టర్నోవర్‌లో ఉన్న 'పతంజలి'ని 5 వేల కోట్లకు పరుగెత్తించిన ఘనుడాయన. 'పతంజలి' ఉత్పత్తులకు బాబా రామ్‌దేవ్ బ్రాండ్ అయితే ఆచార్య బాలకృష్ణ బ్యాక్‌బోన్. యోగాకు ఆయుర్వేదాన్ని మిళితం చేసి సరికొత్త శక్తిగా ఆవిర్భవించిన ఈ మిత్రద్వయం గురించిన విశేషాలే ఇవి.

కవర్ స్టోరీ

ఈ జోడీ సూపర్ హిట్

"నేను యవ్వనంలో హిమాలయాలకు వెళ్లినప్పుడు అక్కడ చాలామంది సాధువులు యాంత్రిక జీవనాన్ని గడపడం చూశాను. మానవాళి సంక్షేమానికి వారు చేస్తున్నది ఏమీ లేదు. అది సాధువుల జీవితానికి పరమావధి కానే కాదు. మన దేశంలో సాధువులు ఏమీ చేయరని, వారు కేవలం డొనేషన్ల మీదే బతుకుతారనే భావన ఉంది. అది నన్ను తెగ బాధించింది. సాధువుల అంతిమ లక్ష్యం తాము మోక్షాన్ని పొందడం మాత్రమే కాదు, జనాలకు సేవ చేయడం కావాలి. నా వ్యాపారం కేవలం లాభాల కోసం చేస్తున్నది కాదు ఆరోగ్యాన్ని అందరికీ విస్తరించాలనేది నా లక్ష్యం" ప్రసిద్ధ యోగా గురువు బాబా రామ్‌దేవ్ (50) అంటున్న మాటలివి. ఇది 'నాణాని'కి ఒకవైపు.

నాణానికి మరోవైపు ఏమిటంటే... రామ్‌దేవ్ సన్నిహిత మిత్రుడు ఆచార్య బాలకృష్ణ (44) ఇటీవల 'ఫోర్బ్స్' పత్రిక ప్రకటించిన '100 మంది భారతీయ కుబేరుల లిస్టు'లో 48వ స్థానంలో నిలిచాడు. ఆయన నికర ఆస్తి విలువ అక్షరాలా 1600 కోట్ల రూపాయలకు పైమాటే. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలు కలిసి ఏడేళ్ల క్రితం (2009) స్థాపించిన 'పతంజలి' గడచిన రెండేళ్ల కాలంలో (గత యేడాది 100 శాతం అభివృద్ధి) ఇంతింతై వటుడింతై అన్నట్లుగా మార్కెట్‌లో ప్రకంపనాలు సృష్టిస్తూ నేడు 5 వేల కోట్ల రూపాయల టర్నోవర్‌తో దూసుకుపోతోంది. మార్కెట్లో 'పతంజలి' బ్రాండ్ టూత్‌పేస్టులు, షాంపూలు, డిటర్జెంట్లు, క్రీములు, పిండి, చక్కెర, తేనె... ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని కన్స్యూమర్ గూడ్స్ హాట్‌కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. ఎప్పటినుంచో ఉన్న హిందూస్థాన్ యునీలివర్, నెస్లే, డాబర్, ఐటీసీ వంటి కార్పొరేట్ కంపెనీ ఉత్పత్తులకు గట్టిపోటీనిస్తూ వాటి మనుగడనే ప్రశ్నిస్తున్నాయి.

బ్రాండ్ అంబాసిడర్‌గా బాబా ...

1977లో ఒక సాధువు నుంచి పుస్తకం అరువు తెచ్చుకుని దాన్ని చదువుతూ సొంతంగా యోగా నేర్చుకోవడం మొదలెట్టినప్పుడు బహుశా రామ్‌కిషన్ (రామ్‌దేవ్ అసలు పేరు) ఊహించి ఉండరు తాను ఇంత పెద్ద సెలబ్రిటీ యోగా గురువును అవుతానని. అప్పటికే పక్షవాతానికి గురైన తన ఎడమవైపు శరీరాన్ని యోగా సాధన ద్వారా సరిచేసుకోవచ్చనే ఆలోచన మాత్రమే ఆయనకుండేది. యోగాతో శరీరంలో చాలా భాగం ఆయన ఆధీనంలోకి వచ్చినప్పటికీ ఎడమ కన్ను మాత్రం సరి కాలేదు.

1985లో కాన్పూర్‌లోని సంస్కృత గురుకులంలో చేరిన తర్వాత ఒక టీచర్ సలహా మేరకు తన పేరును రామ్‌దేవ్‌గా మార్చుకున్నారాయన. హర్యానాలోని కల్వా గురుకుల్‌లో కొంతకాలం సంస్కృత వ్యాకరణం, వేద దర్శనం, యోగా, ఆయుర్వేదంలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన తర్వాత 1991లో ఆయన ధ్యానం నిమిత్తం గంగోత్రికి వెళ్లారు. అక్కడి నుంచి తిరిగొచ్చిన యేడాదికి హరిద్వార్‌లో కేవలం ఇద్దరు విద్యార్థులకు యోగా గురువుగా కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రెండేళ్లకు సూరత్‌లో తొలి యోగా క్యాంపును నిర్వహించారు. ఆ క్యాంపులో రెండు వందల మందికి యోగా నేర్పారు. సంస్కార్, ఆస్థా చానళ్లలో ప్రతీరోజూ ఉదయం యోగా షో నిర్వహించిన రామ్‌దేవ్ 2006లో తొలిసారిగా అమెరికాలో నాలుగు యోగా క్యాంపులు నిర్వహించి ఒకేసారి బాగా పాపులరయ్యారు.

2009లో తన మిత్రుడు ఆచార్య బాలకృష్ణతో కలిసి 'పతంజలి' ఆయుర్వేద్‌ను స్థాపించి భారత్ స్వాభిమాన్ యాత్ర పేరిట ప్రజల్లోకి వెళ్లారు. ఒక వైపు యోగా శిక్షకుడిగా ఉంటూనే 'పతంజలి' ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు. 'స్వదేశీ' ఉత్పత్తుల ట్యాగ్‌తో అప్పటిదాకా మార్కెట్లో ఉన్న అన్ని పెద్ద పెద్ద కంపెనీల కళ్లు బైర్లు కమ్మేలా చేశారు. 2012లో 450 కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న 'పతంజలి' సంస్థ కేవలం నాలుగేళ్లలో 5 వేల కోట్ల రూపాయల టర్నోవర్‌కు చేరిందంటే దానికి ఒకే ఒక్క కారణం బాబా రామ్‌దేవ్ ఫేస్‌వాల్యూనే. అలాగే యోగా పాఠాలు చెప్పుకునే బాబా రామ్‌దేవ్‌ను ఒక బ్రాండ్‌గా మార్చిన ఘనత ఆచార్య బాలకృష్ణకే దక్కుతుంది. 'పతంజలి'లో ఆయనకు 94 శాతం వాటా ఉందంటేనే (కంపెనీ సీఈవో కూడా) బాలకృష్ణ 'విలువ' ఏమిటో ఇట్టే అర్థమవుతుంది.

గురుకులంలో స్నేహం

నేపాల్ నుంచి ఇండియాకు వలస వచ్చిన కుటుంబంలో బాలకృష్ణ జన్మించారు. హర్యానాలోని కల్వా గురుకుల పాఠశాలలో ఆర్యసమాజ్ సభ్యుడైన ఆచార్య శ్రీ బలదేవ్‌జీ శిష్యరికంలో చదువుకున్నారు బాలకృష్ణ. ఆయనకు రామ్‌దేవ్ అక్కడే పరిచయమయ్యారు. వారణాసిలోని సంపూర్ణానంద్ సంస్కృతి విశ్వవిద్యాలయంలో పీజీ డిగ్రీ తీసుకున్న తర్వాత రామ్‌దేవ్‌తో కలిసి హరిద్వార్‌కు వెళ్లారు. అక్కడే వీరిద్దరూ కలిసి దివ్య ఫార్మసీ అనే ఒక ఆయుర్వేద మందుల దుకాణాన్ని ప్రారంభించారు. ఆ అనుభవమే 'పతంజలి'కి దారి తీసింది. ఒకవైపు బాబా రామ్‌దేవ్ యోగా గురువుగా మారి పేరు తెచ్చుకుంటుంటే, ఆ ప్రచారాన్ని 'పతంజలి' వ్యాపారానికి చక్కగా ఉపయోగించుకుంటూ, ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఉత్పత్తులకు శ్రీకారం చుడుతూ బాలకృష్ణ 'ఎఫ్‌ఎంసిజి' (ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్స్ గూడ్స్) విభాగంలో సంచలనం సృష్టించారు. 'పతంజలి' ప్రతీ ప్రొడక్ట్ వెనుక బాలకృష్ణ ఆలోచన, ఆచరణ, ప్రణాళిక ఉంటుంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న పదివేల పతంజలి స్టోర్స్, చికిత్సాలయాలు, కేంద్రాలు ఆయన సారథ్యంలోనే నడుస్తున్నాయి. ఈ విషయంలో బాలకృష్ణకు రామ్‌దేవ్ తమ్ముడు రామ్ భరత్ సహకరిస్తాడు.

'కార్పొరేట్' కకావికలం...

గడచిన రెండేళ్లలో కన్స్యూమర్ గూడ్స్ రంగంలో 'పతంజలి' దూకుడు చూసి కార్పొరేట్ సంస్థల కళ్లు బైర్లు కమ్మాయనే చెప్పాలి. 'పతంజలి' స్వదేశీ మంత్రం, ధరల తగ్గింపు ఒక విధంగా పోటీదారులకు కంటగింపుగానే తయారైంది. నెయ్యి నుంచి ఫెయిర్‌నెస్ క్రీముల దాకా, టూత్‌పేస్టుల నుంచి షాంపూల దాకా, బిస్కెట్ల నుంచి నూడుల్స్ దాకా ప్రస్తుతం 350 ఉత్పత్తులను అమ్ముతున్న 'పతంజలి' ఇప్పటికే ఎఫ్‌ఎంసిజి విభాగంలో 5 శాతం మార్కెట్ షేర్‌ను కలిగి ఉందని మార్కెట్ విశ్లేషకుల అంచనా.

2020 నాటికి ఇది 13 శాతానికి పెరుగుతుందని, రాబోయే పదేళ్లలో లక్ష కోట్ల అమ్మకాలను 'పతంజలి' లక్ష్యంగా పెట్టుకుందని అంటున్నారు. బాబా రామ్‌దేవ్ శిష్యగణమే వీధి వీధిన 'పతంజలి' స్టోర్స్ పెడుతూ తక్కువ ఖర్చుతో వినియోగదారులకు ఉత్పత్తులను అమ్ముతుండటం ఒక ప్లస్‌పాయింట్ కాగా, మిగతా కార్పొరేట్ కంపెనీల ప్రచార ఖర్చుతో పోల్చుకుంటే 'పతంజలి'కి ఎక్కువ ప్రచార ఖర్చు చేయాల్సిన అవసరం లేకపోవడం మరో ప్లస్ పాయింట్. ఈ కారణంగానే మార్కెట్లో ఇతర ఉత్పత్తులతో పోల్చినప్పుడు 'పతంజలి' ఉత్పత్తుల ధరలు తక్కువగా ఉంటున్నాయి. "సినిమా తారలు, సెలబ్రిటీలు డబ్బు తీసుకుని ప్రకటనల్లో నటిస్తారనే విషయం అందరికీ తెలుసు. కాని రామ్‌దేవ్ ఒక ఉత్పత్తి గురించి చెబితే అది ఆయన లైఫ్‌స్టయిల్‌గా ప్రజలు నమ్ముతున్నారు. అందుకే తక్కువ కాలంలోనే పతంజలి ఉత్పత్తులకు గిరాకీ బాగా పెరిగింది" అని ఒక మార్కెట్ విశ్లేషకుడు అన్నారు.

'పతంజలి' ఉత్పత్తుల విక్రయాల్లో 'దంతక్రాంతి' టూత్‌పేస్ట్ టాప్‌లో ఉండగా, షాంపూ, తేనె, సబ్బులు, బిస్కెట్లు తర్వాతి స్థానంలో ఉన్నాయి. ఇప్పటికే ఎఫ్‌ఎంసిజి మార్కెట్‌ను శాసిస్తున్న బాబా రామ్‌దేవ్ మిత్రద్వయం త్వరలోనే 'శిశుకేర్' పేరిట బేబీకేర్ ఉత్పత్తులతో కూడా మార్కెట్‌ను ముంచెత్తబోతున్నారు. ఈ డిసెంబర్ నాటికి 'భక్తి'కి సంబంధించిన ఉత్పత్తులతో పాటు 'యూత్'కు సంబంధించిన దుస్తుల రంగంలోకి కూడా 'పతంజలి' దృష్టిసారించనుందనే వార్తలు ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం సాధారణ యోగాసనాలు వేసుకునే ఓ సాదాసీదా 'బాబా' పెద్ద బ్రాండ్‌గా మారి, ప్రపంచానికి బిజినెస్ పాఠాలు చెప్పే 'బిజినెస్ టైకూన్స్'తో శీర్షాసనాలు వేయించడం అచ్చంగా 'స్వదేశీ' సంచలనమే. రానున్న కాలంలో ఈ మిత్రద్వయం మరెన్ని సంచలన విన్యాసాలు చేస్తారో వేచిచూడాల్సిందే.

- సి.ఎస్



('మంచిచెడు' చిత్రంలోని 'రేపంటి రూపం కంటి' పాటకు)

నిన్నంటి జలుబే ఉంటె నేడంటీ జ్వరమే ఉంటె
రేపేమో డాక్టరు వెంట నా పరుగంటీ
నీకంటె 'డెంగ్యూ' అంటె నేనేమో భయపడుతుంటీ
నీ ఒంట్లో సెగలు పొగలు నా ఖర్మంటీ ...

పేరడీ

'డీకోల్డు టోటల్' ఉండీ నీ చెంత 'విక్స్' ఉంటే
ఈ జంట కంటే వేరే మెడిసిను లేదంటీ
నీ నోట 'క్రోసిన్' పోసి, ఆ పైన డోసులు పెంచీ
నీ కోసం రేపూ మాపూ 'డోలో' వేస్తుంటీ

/నిన్నంటీ/

నీ నోట మీటరు ఉంచీ నీ బాడీ రీడింగు చూసీ
నువ్ ఖళ్ మని దగ్గుతువుంటే 'బెనడ్రిల్' ఇస్తుంటీ
నీ నోట మూల్గుల రవళీ నా కంటి కునుకే తరలీ
నీ చెంత మేల్కొని 'నైటే' భజనే చేస్తుంటీ

/నిన్నంటీ/

- ఎ.కె.శాండిల్య, 73307 37033

వెలుపలి దారి 'ప్రియ'మైనది

రకరకాల జంతువులతో ఒక 'జూ' ఏర్పాటు చేసి ప్రవేశ రుసుము రూ. 50 పెట్టారు. కాని జనం చూడటానికి ఆసక్తి చూపలేదు. టికెట్ ధర తగ్గిస్తే వస్తారనుకుని రూ.50 నుండి రూ. 25 కి తగ్గించారు. అయినా ఎవరూ వెళ్లలేదు. తర్వాత మరో రూ.5 తగ్గించారు. అయినా ఎవరూ రాలేదు. ఇక లాభం లేదని ప్రవేశం ఉచితం అని ప్రకటించారు. అంతే! జనం పోలోమని తరలి వెళ్లారు. 'జూ' అధికారి బోనులోంచి సింహాన్ని వదిలిపెట్టి 200 రూపాయలు చెల్లించిన వారిని మాత్రమే గేటు బయటకి పంపమని ఉత్తర్వు జారీ చేశాడు!

- వాట్సప్ నుండి

నిర్వచనం

సిలిండర్ గ్యాసుతో పొయ్యి మండును!
శరీరం గ్యాసుతో కడుపు మండును!!

క్యా డైలాగ్ హై

- ఒక ఆడది తనకున్న వంద కోరికలను ఒక్క మగాడు తీర్చాలనుకుంటుంది. అదే ఒక మగాడు తనకున్న ఒక్క కోరికను వందమంది ఆడాళ్లు తీర్చాలనుకుంటాడు. అదే ఆడాళ్లకు, మగాళ్లకు ఉన్న తేడా.

- తెలుగు సినిమాలు చూసి పెరిగిన వాడికి అమ్మాయిల చేత ఎలా ప్రేమించబడాలో బాగా తెలుస్తుంది.

చిత్రం : **జ్యో అచ్యుతానంద**

పోస్టుబాక్సుకు ఎరుపు రంగు ...

విక్టోరియా శకంలో బ్రిటన్‌లో పోస్టుబాక్సులు ఆకుపచ్చ రంగులో ఉండేవి. తర్వాత అంటే 1874 జులైలో పోస్టుబాక్సు రంగుని ఎరుపుగా నిర్ధారిస్తూ లండన్ పోస్టుబాక్సులకు ఎరుపు రంగు వేశారు. దాంతో బ్రిటిష్ కాలనీలైన ఇండియా, ఆస్ట్రేలియా దేశాల్లో కూడా ఎరుపు రంగునే వాడటం మొదలుపెట్టారు. అదే ఇప్పటికీ కొనసాగుతున్నది. ఈ పోస్టుబాక్సుల్లో పిల్లర్ బాక్స్, ల్యాంప్ బాక్స్, వాల్ బాక్స్ వంటి రకాలున్నాయి. కొన్ని దేశాల్లో రెగ్యులర్ పోస్టుకు ఒకటి, ఎయిర్ మెయిల్‌కి ఒకటి, ఎక్స్‌ప్రెస్ మెయిల్‌కు ఒకటి ఇలా విడివిడిగా పోస్టుబాక్సులను వాడుతున్నారు.

ఎం దు కు...?

అతివ సిగ్గులమొగ్గయితే బుగ్గలు ఎరుపెక్కుతాయి కదా! అయితే ఇది కేవలం కవుల ఊహాగానం మాత్రమే కాదు సుమా! విజ్ఞానశాస్త్రమూ ఆ ఎరుపును నిజమేనంటోంది.

సిగ్గుపడితే చెక్కిలిపై ఎరుపు...



ఎవరి నుంచయినా ప్రశంస పొందినప్పుడు, మనసు చూరగొన్న వ్యక్తిని కలుసుకున్నప్పుడు, బలమైన భావోద్వేగం తన్నుకొచ్చినప్పుడు ఇలా జరుగుతుందని చెపుతోంది సైన్స్. కారణం ఆ సమయాల్లో చెంపల్లో ఉండే నరాల్లో రక్తం అధికంగా సరఫరా అయి ఎర్రగులాబీ రంగు పొటమరిస్తుంది. ముఖ్యంగా తెల్లగా ఉన్నవారిలో, పలుచని చర్మం ఉన్న వారిలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది.

మధుమేహానికి కొత్త ఆయుర్వేద ఔషధం 'ఆయుర్ డయాబెట్'

డాక్టర్ ఎం. వి. నరేంద్ర
ఆర్ కె ఆయుర్వేదిక్ అండ్ సొరియాసిస్ సెంటర్
క్లినిక్స్: హైదరాబాద్,విజయవాడ, హన్మకొండ, కర్నూలు, తిరుపతి
ఫోన్ : 888 69 22 931, 888 69 22 831

మధుమేహం ఉన్నట్లు తేలగానే కిడ్నీలు దెబ్బ తింటాయేమో, కళ్లు, లివర్, గుండె, మెదడు దెబ్బ తింటాయేమోనని గజాగజా వణికిపోతారు. వాస్తవానికి సమగ్రమైన వైద్య చికిత్సలేమీ లేకుండా, కేవలం షుగర్ నిలువల్ని నియంత్రించడానికే పరిమితమైతే జరిగేది అదే. ఆధునిక వైద్య విధానాలతో జరుగుతున్న నష్టం కూడా అదే. మందులు వేసుకుంటున్న రోజునుంచి ఎప్పటికప్పుడు షుగర్ పరీక్షలు చేయించుకుంటూ నార్మల్ అని రిపోర్టు రాగానే తెగ సంతోష పడిపోతుంటారు. కానీ, షుగర్ దుష్ప్రభావాలతో ఒక్కో అవయవం దెబ్బ తింటూనే ఉంటుంది.. అయితే ఆయుర్ డయాబెట్ చికిత్స ఇందుకు పూర్తిగా భిన్నమైనది. దీర్ఘకాలికంగా ఉండే మధుమేహంతో కిడ్నీలు, లివర్, మెదడు, కళ్ల వంటి శరీరంలోని కీలక అవయవాలన్నీ దెబ్బ తింటాయి. మధుమేహంతో కలిగే నష్టమంతా ఈ దుష్ప్రభావాలతోనే ఈ దుష్ప్రభావాలను ఏమాత్రం పట్టించుకోకుండా, షుగర్ నిలువలను నియంత్రించడానికే ఆధునిక వైద్యాల పరిమితం కావడం వల్లే మధుమేహ వ్యాధి గ్రస్తుల్లో అత్యధికులు వాటి దుష్ప్రభావాలకు బలి అవుతున్నారు.

ఆయుర్వేదం విశిష్టత

ఆయుర్వేద శాస్త్రం మరింత సూక్ష్మ స్థాయిలో పరిశీలించి మధుమహాన్ని 20 రకాలని గుర్తించింది. ఈ 20లో 4 వాతసంబంధిం, 6 పిత్త సంబంధితం, 10 కఫ సంబంధితమని ఒక సూక్ష్మస్థాయి విశ్లేషణ చేసింది. ఈ సూక్ష్మ విశ్లేషణే మధుమేహాన్ని నియంత్రించడానికి ఆయుర్వేదానికి అద్భుతంగా తోడ్పడుతోంది. ఆ సూక్ష్మ స్థాయి అవగాహనతో శ్రీ ధన్యసాయి ఫార్మసీ ఆయుర్ డయాబెట్‌ను రూపొందించింది. ఇది మధుమేహ నియంత్రణతో పాటు దాని దుష్ప్రభావాలను అరికట్టడంలోనూ అద్భుతంగా పనిచేస్తుంది. టైప్-2 మధుమేహంలో ఇన్సులిన్ తగినంత ఉత్పన్నం అయినప్పటికీ శరీర కణాలు దాన్ని తీసుకోలేకపోతాయి దీన్నే ఇన్సులిన్ రెసిస్టెన్స్ అంటారు. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 95 శాతం ఈ రకమే. వైద్య శాస్త్రానికి సవాలుగా నిలిచిందీ ఈ సమస్యే. అందుకే వైద్య చికిత్సల దృష్టి అంతా ఈ రెండవ రకం మధుమేహం మీదే ఉంది. ఆయుర్- డయాబెట్ ఔషధం కూడా ఈ రెండవ రకం మధుమేహ నివారణకే తన సర్వశక్తులూ వెచ్చించింది. అల్లోపతి మందులు రక్తంలోని గ్లూకోజ్ లెవల్స్‌ను తాత్కాలికంగా తగ్గిస్తాయే తప్ప ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచే దిశగా ఎంత మాత్రం పనిచేయవు. ఆయుర్ డయాబెట్ అలా కాదు, ఇది గ్లూకోజ్ లెవల్స్ తగించేందుకు ప్రయత్నిస్తూనే ఇన్సులిన్ ఉత్పత్తి జరగడం లేదా? ఉత్పత్తి అయినా శరీర కణజాలం దాన్ని గ్రహించలేని పరిస్థితులు ఉన్నాయా? అనే విషయాల్ని పరిగణనలోకి తీసుకుని ఆ లోపాల్ని సవరించేందుకు నిరంతరం పనిచేస్తుంది. టైప్- 1 మధుమేహానికి ఈ మందు కొంత మేరకే ఉపయోగపడినా, టైప్ -2 మధుమేహానికి ఇది పూర్తిస్థాయిలో పనిచేస్తుంది. ఆయుర్-డయాబెట్ మాత్రలు వేసుకునే వారికి బి- కాంప్లెక్స్ మాత్రలు వేసుకోవాల్సిన అవసరం కూడా ఉండదు. 120 మాత్రలు ఉండే ఈ పాకెట్‌లోంచి ఉదయం 2 రాత్రి 2 మాత్రలు భోజనం తర్వాత వేసుకోవాలి. అంటే ఒక పాకెట్ నెలరోజులు వస్తుంది. ఏ దుష్ప్రభావాలూ లేని ఈ ధన్యసాయిస్ 'ఆయుర్ డయాబెట్' మీ జీవితాన్ని ఆరోగ్యవంతంగా మార్చడం ఖాయం.

జగజ్జననీ.. శక్తి స్వరూపిణీ!

**అష్టాదశ పీఠాలు ఆధ్యాత్మిక శోభతో అలరారే వేళ..
ఆసేతు హిమాచలం జగన్మాత స్మరణలో మునిగిపోయే వేళ..
విజయదశమి విశేషాల సమాహారం ఈ కథనం.**

దసరా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు మొదలై ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిదిరోజుల పాటు అంగరంగవైభవంగా జరుగుతుంది దసరా. శరత్కాలంలో వస్తుంది కాబట్టి శరన్నవరాత్రులు అంటారు. పదోరోజు విజయదశమి. ఈ రోజును తెలుగువాళ్లు ప్రత్యేకంగా జరుపుకుంటారు. తొమ్మిదిరోజులలో ఒక్కోరోజు ఒక్కో అలంకారంతో అమ్మవారిని పూజించిన తర్వాత పదోరోజు ఇళ్ల ముందు పెద్ద పెద్ద రంగవల్లులు తీర్చిదిద్ది పార్వేట చేసుకుంటారు. అంటే అందరూ జమ్మిచెట్టు ఉన్న ప్రదేశంలో చేరి వేడుక జరుపుకుంటారు. పాండవులు అజ్ఞాతవాసం నుండి బయటకు వచ్చి జమ్మిచెట్టుపైనున్న తమ ఆయుధాలను కిందికి దించిన రోజు ఇదే! అంతేకాదు.. రాముడు, రావణాసురుడిపై విజయం సాధించిన రోజూ ఇదే! కొంతమంది ఈ తొమ్మిదిరోజుల్లో మొదటి మూడురోజులు పార్వతీదేవిని, తర్వాతి మూడురోజులు లక్ష్మీదేవిని, చివరి మూడురోజులూ సరస్వతీదేవిని పూజిస్తారు.

ప్రతిరోజు అమ్మవారిని ఓ కొత్త చీరతో ఒక్కో మూర్తి రూపంలో అర్చిస్తారు. ఇది ఆయా ప్రాంతాల ఆచారాలను బట్టి ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో ఆమెను కూరగాయలతో అలంకరించి శాకంబరీదేవిగా కొలవడం విశేషం.

అమ్మవారు మొదటిరోజు కనిపించే అవతారం పేరు శైలపుత్రి. ఈ అవతారంలో అమ్మవారు శిరస్సున బాలచంద్ర రేఖను ధరించి ఎద్దు వాహనంపై ఆశీనురాలవుతుంది. పొంగలి నైవేద్యంగా పెడతారు. దుర్గామాత రెండో అవతారం బ్రహ్మచారిణి. పరమేశ్వరుని వివాహమాడటానికి నారదుడి ఉపదేశం ప్రకారం ఘోరతపస్సు ఆచరించింది. ఆకులు కూడా తినక పోవడం వల్ల అపర్ణ అయింది. ఈమెను కొలిచినవారికి సర్వత్రా విజయాలు సిద్ధిస్తాయి.

మూడో అవతారం చంద్రఘంట. ఇది కళ్యాణ కారకం. నాలుగో అవతారం కూష్మాండ రూపం. ఇది తేజోమయ రూపం. ఎనిమిది భుజాలతో విరాజిల్లుతుంది కనుక ఈమెను 'అష్టభుజదేవి' అంటారు. అయిదో అవతారం స్కందమాత. స్కందుడు అంటే కుమారస్వామి. ఈ అవతారంలో అమ్మవారు కమలంలో పద్మాసనయై దర్శనమిస్తుంది.

ఆరవ అవతారం కాత్యాయని. పురాణాల ప్రకారం 'కొత్స' అనే మునిపుంగవుడు పార్వతి తనకు బిడ్డగా పుట్టాలని తపస్సు చేశాడట. అతడి కోరిక ప్రకారం జన్మించి కాత్యాయని అయింది. ఏడవ అవతారం కాళరాత్రి. శరీర ఛాయ కారు నలుపు. వాహనం గాడిద. ఈ తల్లి ఎప్పుడూ శుభాలనే కలుగజేస్తుంది కాబట్టి 'శుభంకరి' అని కూడా పిలుస్తారు. నవదుర్గల్లో ఎనిమిదవ అవతారం మహాగౌరి. శివుడి కోసం ఘోర తపస్సు చేసి ఆమె శరీరం నల్లబడినపుడు గంగా జలంతో అభిషేకించారు. అప్పుడామె శరీరం గౌర వర్ణంలో కాంతులీనసాగింది. అప్పటి నుంచి మహాగౌరి అనే పేరు వచ్చింది. తొమ్మిదో అవతారం సిద్ధధాత్రి. ఈమె సిద్ధులను ప్రసాదిస్తుంది. పరమేశ్వరుడు సకల సిద్ధులనూ ఈ దేవి కృప వల్లే పొందాడని దేవీ పురాణం చెబుతుంది.

అమ్మవారంటే ప్రధానంగా శక్తి స్వరూపం. అందుకే ఈ పండుగను శక్తి ఆరాధనగా భావిస్తారు. అందుకే ఈ పండుగలో ఆయుధపూజ చేస్తారు. ఆయుధాలంటే కేవలం మారణాయుధాలే కాదు.. వృత్తి పరమైన పనిముట్లు కూడా ఇందులో భాగమే. నిజానికి ఆయుధపూజంటే మన శ్రామిక శక్తిని, మేధో శక్తిని పెంచే సాధనా సంపత్తి అన్నమాట. అందుకే ఇవన్నీ ఆయుధపూజలో కనిపిస్తాయి.

ఈ రోజుల్లోనే వివిధ దేవతామూర్తుల వేషాలతో కొంతమంది వస్తారు. మన తెలుగు లోగిళ్లలో వీరిని పగటి వేషగాళ్లు అనడం కద్దు.

తెలంగాణ జిల్లాల్లో దసరా వేడుకలు ఘనంగా జరుగుతాయి. ముఖ్యంగా కరీంనగర్‌లో దసరా సమయంలో 'అకడా' అనే వేడుక నిర్వహిస్తారు. నరకాసుర వధ ఘట్టాన్ని ప్రదర్శించడంతో పండుగ మొదలవుతుంది. జమ్మి ఆకులు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. మెదక్ జిల్లా సంగారెడ్డిలో పండుగ చివరిరోజు రావణ, కుంభకర్ణుల బొమ్మలను బాణసంచాతో దహనం చేస్తారు.

ఇవే కాక ప్రతి పుణ్యక్షేత్రంలోనూ విశేష రీతిలో అమ్మవారిని కొలుస్తారు. విజయదశమి స్ఫూర్తి ఎల్లెడలా వ్యాపించి ఒక్క అమ్మవారే కాదు.. 'స్త్రీ' అంశే శక్తి స్వరూపమని, ప్రేమ స్వరూపమని భావిస్తారు. అదే ఈ పండుగ సారాంశం! ■

నా ఇష్టం

Raju



ఏఎంజోయ్ కొత్త యాప్ అట... భర్త ఏ బార్లో ఉన్నాడు, ఎంత తాగాడు, బిల్లెంతైందో ఇట్టే చెప్పేస్తుందట!

రోజూ నీళ్లు తాగమన్నారని తెగ తాగేయకండి. రోజుకి ఎనిమిది లీటర్లకు మించకూడదు!!
క్లినిక్

సాయంత్రం ఏ బార్లోనో తాగి కాస్త లేటుగా రండి. ఇంట్లో కిట్టీ పార్టీ ఉంది!

సారీ సార్ టిప్ ముందే ఇవ్వండి. టిప్ కి మిగల్చకుండా మొత్తం తాగేస్తున్నారు!!

రియల్ క్రైమ్ కహానీ - 22

పాపం పసివాడు

"ఏమండీ బాబు కన్పించడం లేదు... రెండు గంటలైంది... నాలుగు గంటలకు ఆడుకోవడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఇప్పటిదాకా ఇంకా ఇంటికి రాలేదు..." అంటూ ఫోన్‌లో భోరుమంది కరుణ.

"చుట్టుపక్కల ఎవరైనా ఫ్రెండ్ ఇంటికి వెళ్లాడేమో కనుక్కోకపోయావా..." భార్యను సముదాయిస్తూ అన్నాడు రత్నం.

"వెదికానండీ... కనిపించలేదు. నాకెందుకో భయంగా ఉంది" కరుణ ఇంకా ఏడుస్తూనే ఉంది.

"కంగారుపడవద్దు..నేను వెంటనే వస్తున్నా..." అంటూ డ్యూటీ నుంచి హడావిడిగా ఇంటికి బయలుదేరాడు రత్నం.

తిరుపతిలోని సత్యనారాయణపురంలో ఒక చిన్న బస్తీ అది... అక్కడ మధ్యతరగతి వారే ఎక్కువగా ఉంటారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో అటెండర్‌గా పనిచేస్తున్న రత్నం అక్కడే ఇల్లు కట్టుకుని భార్యాపిల్లలతో కలిసి ఉంటున్నాడు. ఆయనకు భార్య కరుణ, కుమారుడు రవి, కుమార్తె హిమ ఉన్నారు. ముచ్చటైన కుటుంబం వారిది. ఏ చీకూచింత లేదు. రత్నం పిల్లలిద్దరూ స్థానిక ప్రైవేటు స్కూల్లో చదువుకుంటున్నారు.

ఎప్పటిలాగే ఆ రోజు కూడా స్కూల్ నుంచి వచ్చిన తర్వాత ఇంటి వద్ద ఆడుకుంటున్నాడు పదేళ్ల రవి. ఎప్పుడు మాయమయ్యాడో మాయమయ్యాడు. రవి కన్పించని విషయాన్ని ముందుగా తల్లి కరుణే గుర్తించింది.

"కిరాణా షాపుకు పంపిద్దామని రవిని పిలిస్తే ఎంతసేపటికీ రాలేదు. బయటకు వచ్చి చూస్తే పిల్లోడు కన్పించలేదు. వాడితో అప్పటివరకు ఆడుకుంటున్న పిల్లలంతా ఇప్పటివరకు రవి తమతోనే ఉన్నాడని ఎక్కడికెళ్లాడో చూడలేదని చెప్పారు" భర్తకు విషయం చెప్పింది కరుణ.

"నేను చూసి వస్తానుండు..." అంటూ కొడుకును వెతకడానికి బయటికి వెళ్లాడు రత్నం. పనిలోపనిగా రాజుకు ఫోన్ చేసి విషయం వివరించాడు.

రాజు ఆటోడ్రైవర్. రత్నం ఇంటి సమీపంలోనే ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. రత్నం పిల్లలకు రాజు భార్య రజని ట్యూషన్ చెబుతుంది. రెండు కుటుంబాల మధ్య స్నేహం ఉంది. ఒకరికొకరు చేదోడుగా ఉంటారు.

రత్నం ఫోన్ చేసిన కొద్దిసేపటికే రాజు ఆటోలో సత్యనారాయణపురం వచ్చేశాడు. రత్నం చెప్పిందంతా విన్న రాజు "ఏం భయపడకన్నా... పిల్లోడు ఏడికి పోతాడు.. వెతుకుదామం"టూ తన ఆటో ఫ్రెండ్స్ చాలామందికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఆ తర్వాత రత్నంని ఆటోలో ఎక్కించుకుని చుట్టుపక్కల ఉన్న కాలనీల్లో వెతకడం మొదలు పెట్టాడు.

•••

రాత్రి తొమ్మిదయింది...

రవి ఆచూకీ తెలియలేదు. రాజు భార్య రజని కరుణ వద్దే ఉండి ఓదార్చసాగింది. బస్తీవాసులు చాలామంది అక్కడికి చేరుకున్నారు. అన్ని చోట్లా తిరిగి లాభం లేదనుకుని చివరికి అలిపిరి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లారు.

అలిపిరి ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ వాళ్లు చెప్పిందంతా విని మిస్సింగ్ వివరాలను కంట్రోల్ రూమ్‌కు తెలియజేశారు. బాబు ఫోటో నైట్ బీట్ కానిస్టేబుల్స్‌కు చూపించి జాగ్రత్తగా వెతకమని ఆదేశించారు.

ఆ రాత్రంతా రత్నం, రాజుల కుటుంబ సభ్యులు జాగారమే చేశారు.

పిల్లాడు కన్పించకుండా పోయిన ప్రాంతం లేబర్ ఏరియా కావడంతో అక్కడ బాయ్ కిడ్నాప్ ఏమైనా జరిగే అవకాశం ఉందా? అని ఆరా తీయమని ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ క్రైం కానిస్టేబుళ్లను పంపించారు. మిస్సింగ్ కేసు వివరాలు డీఎస్పీ రవిశంకర్ రెడ్డికి కూడా ఫోన్ చేసి చెప్పారు.

ఉదయం పదకొండుగంటల సమయంలో చంద్రగిరి పోలీసుస్టేషన్‌కు ఒక ఫోన్ వచ్చింది.

"సార్... డోర్నకంబాల మెటల్ రోడ్డులో ఒక పిల్లాడి మృతదేహం పడి ఉంది. త్వరగా రండి" అని ఫోన్ చేసిన వ్యక్తి చెప్పాడు. పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్లారు.

అక్కడ ఒక పిల్లాడ్ని దారుణంగా హత్య చేసి ముఖం గుర్తుపట్టకుండా తగలపెట్టినట్లు ఉంది. చంద్రగిరి సిఐ వెంటనే డీఎస్పీ రవిశంకర్‌రెడ్డికి ఫోన్ చేసి విషయం చెప్పారు. అంతకు ముందే తనకు అలిపిరి ఇన్‌స్పెక్టర్ 'బాయ్ మిస్సింగ్' కేసు గురించి చెప్పడం, చంద్రగిరి నుంచి పిల్లాడి హత్య సమాచారం రావడంతో డీఎస్పీ అలెర్ట్ అయి వెంటనే అక్కడికి బయల్దేరి వెళ్లారు.

అలిపిరి సిఐ రాజశేఖర్‌కు ఫోన్ చేసి చంద్రగిరి పోలీసుస్టేషన్ పరిధిలో ఒక పిల్లవాడి మృతదేహం కన్పించిందని, నిన్న ఫిర్యాదు చేసినవారిని అక్కడికి తీసుకు రమ్మని చెప్పారు డీఎస్పీ.

•••

డీఎస్పీ రవిశంకర్‌రెడ్డి జీపు సంఘటన స్థలానికి చేరుకునేసరికే అక్కడ పెద్దఎత్తున జనం ఉన్నారు. పొదల్లో ఉన్న మృతదేహాన్ని చూశాక ఫార్మాలిటీస్ చూడమని చంద్రగిరి సిఐని ఆదేశించారు. కొద్ది నిమిషాలకే అలిపిరి ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, రాజు ఆటోలో రత్నం కూడా అక్కడికి చేరుకున్నారు.

"మీరు ఆందోళన చెందవద్దు. ఇక్కడ ఒక పిల్లాడి డెడ్ బాడీ కన్పించింది. మీ అబ్బాయో కాదో చూసి చెప్పండి" అంటూ వారిని ముందుకు తీసుకుని వెళ్లాడు ఇన్‌స్పెక్టర్.

తడబడే అడుగులతో అక్కడకు వెళ్లిన రత్నం సగం కాలిపోయి ఉన్న పిల్లాడి మృతదేహాన్ని చూశాడు. నిక్కరు వెనుక భాగం సరిగా కాలకపోవడంతో ఆ నిక్కరును చూసి గుర్తుపట్టాడు.

"అయ్యో భగవంతుడా... వాడు నా రవే"నంటూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. రత్నాన్ని పొదివిపట్టుకున్న రాజు ఇదంతా చూసి కన్నీరుమున్నీరవుతూ ఇంటికి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పాడు.

పోలీసుల తతంగం ప్రారంభమైంది. మిస్సింగ్ బాయ్ మర్డర్ అయినట్లు స్పష్టం కావడంతో చంద్రగిరి కేసును అలిపిరికి బదిలీ చేశారు ఉన్నతాధికారులు.

బస్తీవాసుల కన్నీటి నడుమ రవి అంత్యక్రియలు పూర్తయ్యాయి.

•••

అలిపిరి పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రవిశంకర్‌రెడ్డి పిల్లాడి హత్య కేసు రివ్యూ ప్రారంభించారు. చిన్న పిల్లాడ్ని దారుణంగా హత్య చేశారు. ఇంటి వద్ద ఆడుకుంటున్న పిల్లాడ్ని తీసుకుని వెళ్లి మరీ చంపారు. రత్నం కుటుంబంపై ఎవరికైనా పగ ఉందా? అతనికి శత్రువులు ఎవరైనా ఉన్నారా? రత్నం కుటుంబ నేపథ్యం, అతని కుటుంబసభ్యుల వివరాలు తెలుసుకోవాలి. చిన్నపిల్లాడ్ని చంపారంటే తీవ్రమైన కక్ష ఉండాలి. వీరి కుటుంబంపై ఎవరికి కక్ష ఉంటుంది? లేక వేరే కారణాలేమైనా ఉన్నాయా? "తల్లిదండ్రులు, స్నేహితులు, చుట్టుపక్కల వారు అందర్నీ విచారించండి" అంటూ పోలీసులకు సూచనలిచ్చారు డీఎస్పీ.

కొందరు పోలీసులు మఫ్టీలో, మరికొందరు యూనిఫామ్‌లో సత్యనారాయణపురం చేరుకుని రవి హత్య గురించి ఆరా తీయడం ప్రారంభించారు. పనికొచ్చే సమాచారం ఏమీ రాలేదు. అయితే అందరి సెల్‌ఫోన్ కాల్ లిస్టులు స్టడీ చేస్తున్న ఒక పోలీస్ కానిస్టేబుల్‌కు ఓ అనుమానం వచ్చింది. అదే ఈ కేసు దర్యాప్తును మలుపుతిప్పి హంతకులను పట్టించింది. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే కేసు చిక్కుముడి వీడింది.

•••

అలిపిరి పోలీసుస్టేషన్‌లో రవి హత్య కేసు వివరాలను వెల్లడించడం ప్రారంభించారు డీఎస్పీ రవిశంకర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌లు.

"మన ఇద్దరి మధ్య ఉన్న సంబంధం బయటపడకూడదనుకుంటే మనమైనా చావాలి... లేదా నా కొడుకునైనా చంపేయాలి" ఇదీ ఓ తల్లి తన ప్రియునితో అన్న మాటలు.

డీఎస్పీ నోట ఈ మాటలు వినగానే అక్కడున్న విలేకరులు ఆశ్చర్యపోయారు.

డీఎస్పీ మిగతా వివరాలు చెప్పడం మొదలెట్టారు.

"వెదురుకుప్పం మండలం కుమ్మరగుంట గ్రామానికి చెందిన రత్నం తిరుమలలో అటెండర్‌గా పనిచేస్తూ స్థానిక సత్యనారాయణపురంలో కాపురముంటున్నాడు. ఆయనకు భార్య కరుణ, కొడుకు రవి, కూతురు హేమశ్రీ ఉన్నారు. వీరి ఇంటికి ఎదురుగా రాజు కుటుంబం నివాసముంటోంది. 17 ఏళ్ల క్రితం తిరుపతికి వచ్చిన రాజు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రాజు భార్య రజని ఓ ప్రైవేటు స్కూల్ లో టీచర్‌గా పనిచేస్తోంది. అదే స్కూల్లో రత్నం పిల్లలు చదువుకుంటున్నారు. రజని దగ్గర పిల్లలు ట్యూషన్ చెప్పించుకునేవారు. రెండు కుటుంబాల మధ్య ఆరేళ్లుగా సాన్నిహిత్యం ఉంది. ఏడాది క్రితమే రత్నం కారు కొన్నాడు. ఆ కారుకు తరచూ రాజు డ్రైవర్‌గా వెళ్లేవాడు. రాజుకు డబ్బు అవసరమైనప్పుడు రత్నం భార్య అతడికి డబ్బు ఇస్తుండేది. ఒకసారి రాజు భార్యాపిల్లలు పీలేరుకు వెళ్లారు. ఇంట్లో రాజు ఒక్కడే ఉన్నాడు కాబట్టి ప్రతి రోజూ కరుణ అతడి ఇంటికెళ్లి భోజనం ఇచ్చి వచ్చేది. వారిద్దరి మధ్య సంబంధం ఏర్పడింది. ఒకరోజు రాజుతో కరుణ సన్నిహితంగా ఉండటాన్ని ఆమె కొడుకు రవి కిటికీలోంచి చూశాడు.

ఈ విషయాన్ని గమనించిన కరుణ కంగారుపడింది. "వాడు ఇంట్లో ఈ విషయం చెబితే ఇద్దరికీ ప్రమాదమే. మనిద్దరమైనా చనిపోదాం, లేదంటే వాడినైనా లేకుండా చేయాలి" అంటూ భయంతో రాజుపై ఒత్తిడి తెచ్చింది.

కరుణ కోరిక మేరకు ఆ రోజు ఇంటి బయట ఆడుకుంటున్న రవిని ఆటోలో ఎక్కించుకుని కపిలతీర్థం మార్గంలో జూపార్కు మీదుగా చెర్లోపల్లి పెట్రోల్ బంకు దగ్గరకు వెళ్లాడు రాజు. అక్కడ బాటిల్‌లో పెట్రోల్ కొనుక్కుని తొండవాడ క్రాస్, దోర్నకంబాల మీదుగా చవటగుంట వరకు వెళ్లాడు. చీకటి పడ్డాక ముళ్ల పొదల వద్దకు రవిని తీసుకెళ్లి గొంతు నులిమి చంపేశాడు. మృతదేహాన్ని గుర్తుపట్టలేని విధంగా పెట్రోల్ పోసి దహనం చేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి ఏమీ తెలియనట్లు ఇంటికి వచ్చేశాడు.

కొందరు పోలీసులు మఫ్టీలో, మరికొందరు యూనిఫామ్‌లో సత్యనారాయణపురం చేరుకుని రవి హత్య గురించి ఆరా తీయడం ప్రారంభించారు. పనికొచ్చే సమాచారం ఏమీ రాలేదు. అయితే అందరి సెల్‌ఫోన్ కాల్ లిస్టులు స్టడీ చేస్తున్న ఒక పోలీస్ కానిస్టేబుల్‌కు ఓ అనుమానం వచ్చింది. అదే ఈ కేసు దర్యాప్తును మలుపుతిప్పి హంతకులను పట్టించింది. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే కేసు చిక్కుముడి వీడింది.

అప్పటికే రవి కోసం జరుగుతున్న గాలింపులో తాను కూడా పాల్గొన్నాడు. ఏమీ తెలియనట్లు అమాయకంగా నటించారు కరుణ, రాజులు. సెల్‌ఫోన్ కాల్ లిస్టు విశ్లేషణ చేస్తుండగా, రాజు సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ రవి చనిపోయిన రోజున చంద్రగిరి చూపిస్తుండటంతో అనుమానం వచ్చింది. ఆ తర్వాత రాజు కాల్ లిస్టును పరిశీలిస్తే అనేక సార్లు కరుణతో మాట్లాడినట్లు స్పష్టమైంది. రవి కన్పించకుండా పోవడానికి ముందు, తర్వాత కూడా వీరిద్దరు చాలాసార్లు మాట్లాడుకున్నారు. రాజును తీసుకుని వచ్చి మా పద్ధతిలో ప్రశ్నించాం. నిజాలు వాటంతటవే తన్నుకొచ్చాయి. అక్రమసంబంధం పెట్టుకుని, ఆ తర్వాత నిజం బయటపడుతుందన్న భయంతో కన్నతల్లే తన ప్రియుడితో కొడుకుని చంపించి, అత్యంత హేయమైన నేరానికి పాల్పడింది" అంటూ విలేకరుల సమావేశాన్ని ముగించారు డీఎస్పీ.

నోట్: పాత్రల పేర్లు మార్చి రాయడం జరిగింది.

- వేముల సత్యనారాయణ, 99854 88800

ప్రత్యేకత చూపిస్తాయి..

ది యాంటీ బాటిల్ (The Anti Bottle)

బయటికి వెళ్లినప్పుడు దాహం వేస్తే మరో ఆలోచన లేకుండా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను ఉపయోగిస్తుంటాం. అయితే వీటి వల్ల దాహం తీరడం సంగతి ఎలా ఉన్నా అనారోగ్యం వచ్చే అవకాశం మాత్రం అధికంగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తుంటారు. అంతేనా ప్లాస్టిక్ బాటిల్స్ వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు కూడా చెబుతుంటారు. వీటన్నిటికీ పరిష్కారమే 'ది యాంటీ బాటిల్'. ఫ్రీ పాలిథిన్ & నైలాన్‌తో తయారుచేసిన వీటి వల్ల ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎటువంటి హాని జరగదు. అంతేకాకుండా నీటిని తాగిన తర్వాత వీటిని తేలికగా మడిచేసి జేబులో పెట్టుకోవచ్చు.

ఈ వస్తువులను వాటి పేరుతో నెట్‌లో సెర్చ్ చేసి, వివిధ ఆన్‌లైన్ సంస్థల ద్వారా కొనుగోలు చేయవచ్చు.

పిరమిడల్ మీల్ హీటర్ (Pyramidal Meal Heater)

కొన్ని రకాల వంటకాలను వేడి వేడిగా తింటేనే రుచిగా ఉంటాయి. చల్లారితే చప్పగా అనిపిస్తాయి. అయితే ఇంటికి బంధువులు వచ్చినప్పుడు, పార్టీలు నిర్వహించినప్పుడు అందరికీ ఒకేసారి వేడివేడి వంటకాలు అందించాలంటే సాధ్యం కాదు. ఎంత రుచిగా వండినా వేడిగా లేకుంటే బంధువుల నుంచి బాగోలేవనే పెదవి విరుపులు వస్తాయి. ఆ సమస్యను దూరం చేస్తుంది ఈ 'పిరమిడల్ మీల్ హీటర్'. ఇందులో ఒకేసారి నాలుగు రకాల వంటకాలను వండేయొచ్చు. ముఖ్యంగా పిజ్జాల వంటి వంటకాలను త్వరత్వరగా రెడీ చేసేందుకు ఓవెన్‌లా ఉపయోగపడుతుంది ఇది. అంతేకాకుండా పైన ఉండేమూతను పెనంలా కూడా ఉపయోగించవచ్చు.

వైడ్ బ్యాగ్ క్యాప్స్ (Wide Bag Caps)

చిప్స్, స్నాక్స్ ప్యాకెట్లను తెరిచాక మొత్తం తినేయకపోతే ప్యాకెట్ లోపలకి గాలి చేరి మిగిలిన పదార్థాలు మెత్తబడి రుచి మారిపోతాయి. అలా మిగిలిన పదార్థాలను ఎలా భద్రపరచాలో తెలియక వదిలేస్తూ ఉంటారు చాలామంది. 'వైడ్ బ్యాగ్ క్యాప్స్' ఉంటే ఆ ఇబ్బంది ఉండదు. తెరిచిన ప్యాకెట్లో ఉన్న పదార్థాలు మళ్లీ తినేవరకు అదే ఫ్రెష్‌నెస్ ఉండేలా మూత బిగించేస్తాయి ఈ బ్యాగ్ క్యాప్స్. కేవలం ప్యాకెట్లకే కాకుండా బాటిల్స్‌కు బిగించేందుకు కూడా వైడ్ బ్యాగ్ క్యాప్స్ అందుబాటులో ఉన్నాయి.

లైట్ బైట్స్ (light bites)

లైట్ బైట్స్... పుట్టినరోజు వేడుకల్లో ప్రత్యేకాకర్షణగా నిలిచే క్యాండిల్స్ ఇవి. వీటిలో విశేషమేమిటంటే ఫోర్క్స్‌కి పైన క్యాండిల్స్‌ను అతికించి ఉంచడం. ఈ క్యాండిల్స్‌ను వెలిగించగానే ఫోర్క్ కాలుతున్న భ్రమ కలిగిస్తాయి. పిల్లలకు పుట్టినరోజు వేడుకలు చేసేటప్పుడు వాళ్లు సంతోషించేలా ఏదైనా ప్రత్యేకత ఉండాలని ఎంతో తపన పడుతుంటారు తల్లిదండ్రులు. అలాంటి వారికి ఈ 'లైట్ బైట్స్' ఎంతగానో ఉపయోగపడతాయి. అంతేకాకుండా వీటి వల్ల క్యాండిల్స్, ఫోర్క్స్ వేరువేరుగా కొనాల్సిన అవసరం ఉండదు. వాడిన తర్వాత కడిగి మళ్లీ ఉపయోగించుకునేందుకు వీలుగా వీటిని తయారుచేశారు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో
లైకెన్ ప్లానస్ సమస్యకు సరైన పరిష్కారం

డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

లైకెన్ ప్లానస్ చర్మాన్ని, గోళ్ళను మరియు శ్లేష్మపు పొరను కలిగి ఉండే భాగాలను దీర్ఘకాలికంగా శోథమునకు గురి చేసే ఒక ఆటో ఇమ్యూన్ వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా దీని ప్రాబల్యం 2-3% వరకు ఉంటుంది. ఏ వయస్సు వారిలోనైనా ఏర్పడే ఈ వ్యాధి ముఖ్యంగా 40 సం॥ పైబడిన వారిలో కనిపిస్తుంది. స్త్రీ-పురుషులలో దీని ప్రభావం సమాన స్థాయిలో ఉంటుంది. నోటిలో ఏర్పడే ఓరల్ లైకెన్ ప్లానస్ మాత్రం స్త్రీలలోనే ఎక్కువగా కనిపిస్తుంది.

ఈ వ్యాధిలో చర్మంపై బహుకోణీయమైన లేత ఎరుపు-నీలం కలిసిన వర్ణపు చిన్న (మి.మీ. పరిమాణం) గడ్డలు సమానమైన పైభాగముతో కనిపిస్తాయి. అయితే ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాపించే అంటువ్యాధి మాత్రం కాదు. శరీరంలోని ఏ భాగంలోనైనా ఈ వ్యాధి ఏర్పడవచ్చు. శరీరంలో ఇది ఏర్పడే ప్రాంతము మరియు తీరును బట్టి దీనిని క్రింద తెలిపిన విధంగా విభజించడం జరిగింది.

లైకెన్ ప్లానస్ ఏర్పడే ప్రాంతములు: **క్యుటేనియస్:** చర్మము, తలపై చర్మము మరియు గోళ్ళు ప్రభావితం చెందడం జరుగుతుంది. **మ్యూకోసల్:** దీనిలో ఆహారనాళము, నోరు, ఫారింక్స్, ఈసోఫెగస్, లారింక్స్ మొదలైనవి మరియు స్త్రీపురుషుల జననాంగ ప్రదేశాలు ప్రభావితం చెందడం జరుగుతుంది.

లైకెన్ ప్లానస్ - రకాలు: (1) యాన్యులార్ (2) లీనియర్ (3) హైపర్ ట్రోపిక్ (4) బుల్లస్ (5) అల్సరేటివ్ లేదా ఎరోసివ్ (6) పిగ్మెంటెడ్

కారణాలు: ఈ వ్యాధికి గల ఖచ్చితమైన కారణాలు తెలియరాలేదు. కానీ మన శరీర రోగనిరోధక వ్యవస్థ, కొన్ని అసమతుల్యతల కారణంగా పొరబడి, సొంత కణాలపైన దాడి చేయడం వలన కలుగుతుందని అనుభవపూర్వకంగా తెలుస్తోంది. అయితే వ్యాధిని ప్రేరేపించే అంశాలు ఎదురైనప్పుడు ఈ వ్యాధి లక్షణాలు కనిపించడం జరుగుతుంది.

ప్రేరేపితాలు: కొన్ని రకాల మందులు ముఖ్యంగా డైయూరెటిక్స్, అధిక రక్తపోటు మరియు గుండెజబ్బుల నివారణకై ఉపయోగించబడే మందులు • వైరస్ ఇన్‌ఫెక్షన్‌లు (Hepatitis-C) • కొన్ని రకాల కెమికల్స్ మరియు కొన్ని రకాల అలర్జీని కలిగించే పదార్థాలను ఎదుర్కొన్నప్పుడు ఈ వ్యాధి కలుగుతుంది. (ఉదా: యాంటీబయాటిక్స్, ఆర్సెనిక్, గోల్డ్, అయోడైడ్ కాంపౌండ్స్ మరియు కొన్ని రకాల 'డై'లు మొదలైనవి.) మరియు అధిక మానసిక ఒత్తిడి వంటి అంశాలన్నీ ఈ వ్యాధిని ప్రేరేపిస్తాయి.

లక్షణాలు: శరీరంలో ఈ వ్యాధి ఏర్పడిన ప్రాంతాన్ని బట్టి లక్షణాలు కనిపిస్తాయి. **చర్మము:** దీనిలో చర్మంపై లేత ఎరుపు వర్ణపు దృఢమైన గడ్డలు మెరుస్తున్నట్లుగా కనిపిస్తాయి. కొందరిలో ఈ విధమైన గడ్డలు తక్కువ సంఖ్యలో ఏర్పడితే మరికొందరిలో అధిక సంఖ్యలో కనిపిస్తాయి. ఇవి చర్మంపై ఎక్కడైనా ఏర్పడతాయి. ముఖ్యంగా మణికట్టు, నడుము, చీలమండలు మరియు స్త్రీ-పురుషుల జననావయవ ప్రాంతాలలో ఎక్కడైనా ఏర్పడవచ్చు.

ఈ విధమైన గడ్డలు దీర్ఘకాలికంగా కొనసాగితే, అవి చర్మంపై పొరలతో కూడిన మందపాటి ప్యాచ్‌లుగా ఏర్పడతాయి. • దురద, నొప్పి మరియు నీటి పొక్కులు (అరుదుగా) కనిపిస్తాయి. **నోటిలో:** ఇది నోటిలో బుగ్గలు, నాలుక, పెదాలు మరియు చిగుళ్ళపై ఎక్కడైనా ఏర్పడవచ్చు. • దీనిలో తెలుపు వర్ణంలో గల చిన్న పొక్కులు వరుస క్రమంలో ఒక త్రాడు మాదిరిగా కనిపిస్తాయి. • ఎర్రగా వాపు కలిగి ఉంటాయి. • చిగుళ్ళ యొక్క పైచర్మం ఊడిపోవడం మరియు నొప్పితో కూడిన పుండ్లను గమనించవచ్చు. **గోళ్ళు:** గోళ్ళు ఈ వ్యాధికి గురి అయినట్లయితే మొదట అవి పలుచగా మారటం, వాటిపై చారలు ఏర్పడటం మరియు గోళ్ళను తాత్కాలికంగా లేదా శాశ్వతంగా కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. **తలపై చర్మము ఈ వ్యాధికి గురి అయినట్లయితే:** ఇది చాలా అరుదుగా కనిపిస్తుంది.
• దీనిలో దురదతో కూడిన ఎర్రని చిన్న గడ్డలు కనిపిస్తాయి. • వెంట్రుకలు ఊడిపోవడం లేదా వెంట్రుకలు ప్యాచ్‌లుగా ఊడిపోవడం, తదుపరి మచ్చలుగా ఏర్పడటం వంటి లక్షణాలను గమనించవచ్చు.

వ్యాధినిర్ధారణ పరీక్షలు: రోగి లక్షణాలను బట్టి లైకెన్ ప్లానస్ వ్యాధిని నిర్ధారించవచ్చు. • కొన్ని సార్లు చర్మపు మచ్చలు మరియు నోటిలో ఏర్పడిన పుండు ప్రాంతాన్ని బయాప్సీ చేయించడం వలన వ్యాధిని నిర్ధారించవచ్చు. • హెపటైటిస్‌ను నిర్ధారించేందుకు రక్తపరీక్ష చేయాల్సి ఉంటుంది.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స: ఎలాంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులనైనా హోమియో చికిత్స ద్వారా సంపూర్ణంగా నయం చేయవచ్చు. హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ వద్ద మాత్రమే లభించే అత్యంత అధునాతనమైన జెనెటిక్ కాన్స్టిట్యూషనల్ చికిత్స ద్వారా రోగి యొక్క మానసిక మరియు శరీర లక్షణాలపై సమగ్ర అధ్యయనం జరిపిన అనంతరం ఆ వ్యక్తికి సరిపడిన ఔషధాలను అందించి, అసమతుల్యతలకు గురి కాబడిన వ్యాధి నిరోధక శక్తి స్థాయిలను సరిచేయడం ద్వారా లైకెన్ ప్లానస్ వ్యాధిని సంపూర్ణంగా మరియు మళ్ళీ తిరగబెట్టకుండా పూర్తిగా నయం చేయటం జరుగుతుంది.

టోల్ ఫ్రీ 1800 108 1212
కన్సల్టేషన్ ఉచితం 955 000 1199
www.homeocare.in
Advt

మీకు తెలుసా!

నీలి తిమింగలం నాలుక బరువు కంటే ఏనుగు బరువు తక్కువ.
మార్క్ జుకర్‌బర్గ్ 'ఫేస్‌బుక్'ని ఎందుకు బ్లూ కలర్‌లోనే డిజైన్ చేశాడో తెలుసా? అతనికి ఎరుపు-ఆకుపచ్చ కలర్ బ్లైండ్‌నెస్ ఉంది.
షార్క్ పిల్లలు తల్లి గర్భంలో ఉండగానే ఒకదానితో ఒకటి పోట్లాడుకుంటాయి. చావకుండా బతికి ఉన్నవే భూమ్మీదకొస్తాయి.
వంద మిలియన్ ఏళ్ల క్రితం ఇండియా ఒక ద్వీపం.
పింక్ బాటిల్‌నోస్ డాల్ఫిన్లు లూసియానాలో ఉన్నాయి.

నా బొమ్మ



సిహెచ్. సశాంక్,
తొమ్మిదో తరగతి,
భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్, తాడేపల్లిగూడెం.

బేతాళ ప్రశ్న - 5

మధు ఒక దేవాలయ ప్రాంగణానికి వెళ్లాడు. అందులో నాలుగు దేవాలయాలు ఉన్నాయి. మొదటి గుడిలోకి ప్రవేశించగానే అతని జేబులో ఉన్న డబ్బు రెట్టింపు అయింది. మధు సంతోషంతో హుండీలో 100 రూ. వేశాడు. రెండో గుడిలోకి వెళ్లేసరికి మొదటి గుడిలో జరిగినట్టుగానే జేబులో ఉన్న డబ్బు రెట్టింపు అయింది. మొదటి గుడిలో లాగే ఇక్కడ కూడా 100 రూ. హుండీలో వేశాడు. మూడో గుడి, నాలుగో గుడిలో కూడా ఇలాగే జరిగింది. ప్రతి గుడిలో హుండీలో వందచొప్పున వేశాడు. నాలుగో గుడిలో 100 రూ. వేసిన తర్వాత మధు జేబులో చిల్లిగవ్వ కూడా మిగలలేదు. మరి మొదటి గుడిలోకి రాకముందు మధు జేబులో ఉన్న సొమ్ము ఎంతో చెప్పగలరా?

సమాధానం వచ్చేవారం!

మీ దగ్గర ఇలాంటి మెదడుకు మేతవేసే ప్రశ్నలు, బేతాళ ప్రశ్నలు ఉంటే సమాధానంతో పాటు మా ఈమెయిల్ kerintha.aj@gmail.com కు పంపించగలరు.

గతవారం సమాధానం:
డ్రైవరు వయసుకు బస్సులో ఎక్కిన, దిగిన ప్రయాణికుల సంఖ్యతో సంబంధం లేదు. ప్రశ్న మొదట్లోనే ఉదాహరణకు బస్సు డ్రైవరు మీరే అనుకోండి అని ఉంది. కాబట్టి మీ వయసే ఆ ప్రశ్నకు సమాధానం అవుతుంది.

చుక్కలు కలపండి



సూపర్‌ర్ర్.. డాగ్!

'సూపర్' స్పెల్లింగ్ రాక ఇలా రాశానని అనుకోకండి. 'స్మర్ఫ్' (Smurf) అనే ఈ బుజ్జికుక్క చేసే ట్రిక్స్ గురించి గొప్పగా చెప్పాలని అలా రాశానంతే! అది వెనక్కి నడుస్తుంది. ఆగకుండా గుండ్రంగా తిరుగుతుంది. వెనుక కాళ్లపై.. చాలా బ్యాలెన్స్‌డ్‌గా నిలబడుతుంది. విషయం అర్థమయ్యేలా మొరుగుతుంది. వెనక్కి పాకుతుంది. ఆఖరికి టీ కూడా పెడుతుంది. చాలా కుక్కలు ట్రైనింగ్ ఇస్తే ఇలా చేస్తాయి కదా.. అనుకోవచ్చు. విషయం అదే అయితే ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లోకి ఎలా ఎక్కుతుంది? ఇలాంటి ముప్పై రెండు ట్రిక్స్‌ని అది నిమిషంలో చేసి చూపించగలదు. అదీ విషయం. ఇంతకీ ఈ సూపర్ డాగ్ ఎక్కడుంటుందో చెప్పలేదు కదా! స్మర్ఫ్ సారా హంఫ్రె అనే యజమాని దగ్గర యుకెలో ఉంటోంది. ఇది నా దగ్గరుండటం నాకు గర్వకారణం అని మురిసిపోతుందావిడ.

రంగులు వేయండి

డంబో ఆక్టోపస్

డిస్నీ కార్టూన్‌లో ఎగిరే ఏనుగులా ఉంది.. దీన్ని ఆక్టోపస్ అంటున్నారేమిటి అనుకుంటున్నారా? అలా ఉంది కనుకే దీనికి డంబో ఆక్టోపస్ అని పేరు పెట్టారు. పసిఫిక్ సముద్ర గర్భంలో నాలుగువేల మీటర్ల లోతున కనిపించే ఈ ఆక్టోపస్‌కి చెవులు ఉన్నాయి గమనించారా! నిజానికి ఇవి చెవులు కావు. రెక్కలు. వీటి సాయంతోనే అది ఈదుతుంది. దీని నోరు భలే గమ్మత్తుగా ఉంది కదూ! ఇది సముద్రంలోని చిన్న చిన్న కీటకాల్ని, పురుగుల్ని ఒక్క గుక్కలో హాంఫట్ అనిపించేస్తుంది. ఈ డంబో ఆక్టోపస్‌లు సాధారణంగా ఒక అడుగు పొడవు ఉంటాయి. అయితే ఆరడుగుల పొడవైన జెయింట్ డంబో ఆక్టోపస్‌లూ ఉన్నాయి.

దారి కనుక్కోండి



నీ ఇల్లు 'బండ'గుండ!

ఇక్కడున్న ఈ రాతిగృహాన్ని చూసి ఇదేదో ఆదిమజాతుల నివాసం అనుకునేరు. రెండు వేర్వేరు బండరాళ్లను కలుపుతూ కాంక్రీట్ మిక్చర్‌తో స్లాబ్ వేసి లోపల రాళ్లను తొలచి గదిని నిర్మించి అందమైన ద్వారం పెట్టి, ఇంటి వెనుక కిటికీలు కూడా ఏర్పాటు చేశారు. 'కాసా డి పెనడో' అని పిలుచుకునే ఈ పోర్చుగల్ కట్టడ నిర్మాణం 1972లో మొదలై 1974లో పూర్తయింది. పోర్చుగల్‌లోని గిమెరీస్ పట్టణ మున్సిపాలిటీ ఇంజనీర్లు పర్యాటకులను ఆకర్షించేందుకే దీన్ని నిర్మించారు. దీనికి స్ఫూర్తి మాత్రం ప్రసిద్ధ అమెరికన్ ఫ్లింట్‌స్టోన్స్ కార్టూన్ అని చెప్పుకుంటారు జనం.

‘రైస్’ ఆర్ట్



చెన్ జిన్‌జియాంగ్ (72)కు రైస్ పండించడంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. చైనాలోని జోగాంగ్ గ్రామంలో ఆయనకు కొంత పొలం ఉంది. ఆ పొలంలో చెన్ చేసినన్ని ప్రయోగాలు ఎవరూ చేసి ఉండరు. చెన్ గొప్ప కళాప్రియుడు. అందుకే తన పొలాన్నే కాన్వాస్‌గా చేసుకుని అనేక రైస్ కళాఖండాలను సృష్టించాడు. అంతేకాదు ఆ పొలంలో రంగురంగుల బియ్యాన్ని కూడా పండించి ఆ బియ్యపు గింజలతో అనేక కళారూపాలను తయారుచేసి, వాటికి అందంగా ఫ్రేమ్ కట్టించి ఇంట్లోనే ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశాడు. చెన్‌తో పొలానికి వెళ్లినా, ఆయన ఇంటికి వెళ్లినా అతిథులకు కను‘విందు’ మాత్రం గ్యారెంటీ.

అవీ ఇవీ

లెస్బియన్ జంట పుత్రోత్సాహం

మెటర్నిటీ వార్డులో ఇలాంటి సీన్లు కామనే అనుకుంటే మీరు పొరబడ్డట్టే. ఎందుకంటే ఈ పాపకు ఒక తల్లి, ఇద్దరు తండ్రులు (!) ఉన్నారు. విషయమేమిటంటే ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌కు చెందిన జేడ్ రిచర్డ్స్, అన్ గార్డ్‌లు ఇద్దరూ లెస్బియన్లు. కలిసి సహజీవనం చేస్తున్నారు. కొంతకాలానికి సంతానం కావాలనుకున్నారు. ఐవిఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) ద్వారా బిడ్డను పొందే స్థోమత వారికి లేదు. అందుకే ఆప్తమిత్రుడైన జెరాడ్ ఎవాన్స్‌ను స్పెర్మ్‌దాతగా ఒప్పించి సిరంజి (డిఐవై) ఇన్‌సెమినేషన్ ద్వారా ఇంట్లోనే అనేక ప్రయత్నాలు చేశారు. అవి ఫలించి ఎట్టకేలకు జేడ్ గర్భం దాల్చింది. ఈ లెస్బియన్ జంట పండంటి పాపాయికి పేరెంట్స్ అయ్యారు. ఆ బిడ్డకు తండ్రి గార్డా, జెరాడా అంటే కచ్చితంగా గార్డ్ మాత్రమే అంటోంది జేడ్.

సుఖవ్యాధులకు సరైన వైద్యం

హెచ్ఐవి : చికిత్స లేని వ్యాధిగా హెచ్ఐవికి పేరుంది. నిజానికి హోమియోలో హెచ్ఐవి వైరస్‌ను కట్టడి చేసే మందులు ఉన్నాయి. హెచ్ఐవి ఎక్కువ విస్తరిస్తుండటానికి కారణం దీని లక్షణాలు కొన్ని ఏళ్ల తరువాత బయటపడటమే. అప్పటి వరకు వారికి హెచ్ఐవి ఉన్న విషయం కూడా తెలియదు. రోగనిరోధక శక్తి తగ్గినపుడు వ్యాధి లక్షణాలు బయటపడతాయి. విరేచనాలు, బరువు తగ్గడం, అవకాశవాద వ్యాధులు విజృంభించడం, త్వరగా వ్యాధులు రావడం జరుగుతుంది.

గనేరియా : మూత్రంలో మంట, మూత్రనాళం దగ్గర దురద, జిగురుగా ద్రవం కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఒక్కొక్కసారి రక్తపరీక్షలో గనేరియా బయటపడకపోవచ్చు. కానీ మూత్రనాళంలో బాధ, మూత్రంలో మంట ఉంటుంది. కొందరిలో పొత్తికడుపు నొప్పి, వీర్యంలో మంట, రక్తం రావడం కనిపిస్తాయి.

వెనీరియల్ వార్ట్స్: పురుషాంగం మీద చిన్న క్యాలిఫ్లవర్ తరహాలో పులిపిరులు వస్తాయి. ఇవి గుత్తులు గుత్తులుగా తయారవుతాయి.

షాంకరాయిడ్ పుళ్లు: ఇది కూడా లైంగిక వ్యాధే. లైంగిక సంపర్కం తర్వాత 3 నుంచి 5 రోజులలో ఈ వ్యాధి బయటపడుతుంది. జననాంగం మీద రెండు, మూడు పుళ్లు ఏర్పడతాయి. ఇది మొదట చిన్న నీటి బుడగలాగా వచ్చి చీము ఏర్పడి పగులుతుంది. పుండు ఎర్రగా మారి రుద్దినపుడు నొప్పి వస్తుంది.

హోమియో చికిత్స : రోగనిరోధక శక్తి బలపడటం ద్వారా హెచ్ఐవి రోగుల్లో అవకాశవాద వ్యాధులన్నీ దూరమవుతాయి. వైరల్‌లోడ్ బాగా తగ్గిపోతుంది. గనేరియా, వెనీరియల్ వార్ట్స్, షాంకరాయిడ్ పుళ్లు కూడా హోమియోతో సమూలంగా దూరమవుతాయి.

హెపటైటిస్, హెర్పిస్‌కు చెక్ సాధ్యమే

హెపటైటిస్ వైరస్ ఎప్పుడైతే కాలేయంపై దాడి చేస్తుందో అప్పుడు లక్షణాలు బయటపడతాయి. అంతవరకు ఇది సోకిన విషయం తెలియదు. హెపటైటిస్ వైరస్ శరీరంలోకి ప్రవేశించిన వెంటనే లక్షణాలు బయటపడవు. రోగలక్షణాలు కనిపించడానికి చాలా ఏళ్లు పడుతుంది. కొంతమందిలో వైరస్ సోకిన 4 వారాలు లేదా 12 వారాల తరువాత కొన్ని రోగలక్షణాలు బయటపడతాయి. ఆకలి తగ్గిపోవడం, వాంతులు, మూత్రం పచ్చగా రావడం, కళ్లు పసుపుపచ్చగా మారడం, జ్వరం, ఒళ్లు నొప్పులు అధికంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి నిర్ధారణ కోసం హెపటైటిస్-బి(హెచ్‌బిఎస్ ఏజి) పరీక్ష చేయించాలి. హెపటైటిస్-బి ఉన్న కొందరిలో లివర్ ఫెయిల్యూర్‌కు దారితీస్తుంది. కొన్ని ఏళ్ల నుంచి వైరస్ ఉన్నవారిలో కాలేయం క్రమంగా దెబ్బతింటూ లివర్ సిర్రోసిస్‌కు దారితీయవచ్చు లేక లివర్ క్యాన్సర్‌గా మారవచ్చు.

హెర్పిస్ సింప్లెక్స్ : పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు ఎర్రగా ఉండి దురద ఉంటుంది. నీటిపొక్కులు పగిలిపుండు పడుతుంది. ఈసమయంలో చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమించే ఈ వ్యాధిని హెర్పిస్ అని అంటారు. స్త్రీలలో కూడా యోని మీద చిన్న చిన్న పొక్కులలాగా వచ్చి ఎర్రగా మారి నొప్పిని కలిగిస్తాయి.

హోమియో చికిత్స : హెపటైటిస్ బి, సి వ్యాధులను సమర్థవంతంగా అడ్డుకునే చికిత్స హోమియోలో ఉంది. వైరల్‌లోడ్‌ను పూర్తిగా తగ్గించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడిపే అవకాశం దక్కుతుంది. సాధారణంగా హెర్పిస్ తగ్గినట్టే తగ్గి మళ్లీ వస్తుంది. అయితే హోమియో చికిత్స అనంతరం వ్యాధి మళ్లీ తిరగబెట్టదు.

Dr. K Ravikirane
M.D.,M.sc(psych), P.G(virology)LONDON
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం, తిరుపతి
ఫోన్ : 7842 106 106, 9032 106 106

సంతానసాఫల్యానికి ఏకైక మార్గం

ఆధునిక చికిత్సలు ఎన్ని అందుబాటులోకి వచ్చినా సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు పరిష్కారాన్ని చూపలేకపోతున్నాయి. అయితే హోమియో మాత్రం ఇందుకు భిన్నంగా సత్ఫలితాలను అందిస్తోంది. ఏడాదిగా ఎటువంటి గర్భనిరోధక పద్ధతులు పాటించకపోయినప్పటికీ గర్భం రాకపోయినట్లయితే సంతానలేమి సమస్య ఉన్నట్లుగా భావించాలి.

కారణాలు ఇవి కావచ్చు : వీర్యకణాలు తక్కువగా ఉంటే సంతానం కలిగే అవకాశాలు తక్కువగా ఉంటాయి. వేరికోసిల్, హైడ్రోసిల్, మూత్ర సంబంధ వ్యాధులు, సుఖ వ్యాధుల వల్ల కూడా వీర్యకణాలు నశించి సంతానలేమికి కారణమవుతూ ఉంటాయి. దీర్ఘకాలంగా షుగర్ వ్యాధి ఉండటం, అధిక బరువు, వృషణాలకు దెబ్బలు తగలడం, ప్రమాదాల్లో వెన్నుకు గాయాలవడం, హార్మోన్ల అసమతుల్యత, క్రోమోజోముల లోపాలు, విపరీతంగా స్మోకింగ్ చేయడం వంటివి కూడా పురుషుల్లో సంతానలేమికి కారణమవుతుంటాయి. బిగుతైన దుస్తులు ధరించడం, ప్రతిరోజు వేడి ఎక్కువగా ఉండే నీళ్లతో స్నానం చేసే అలవాటు ఉండటం వంటివి కూడా కారణమవుతాయి.

హోమియో చికిత్సతో ఆనందం : సంతానలేమికి కచ్చితమైన కారణం తెలుసుకుని చికిత్స అందిస్తే సంతానసాఫల్యం తప్పక కలుగుతుంది. వీర్యకణాల లోపం ఉంటే హోమియో మందులు తీసుకోవడం ద్వారా వీర్యపుష్టి కలుగుతుంది. వీర్యకణాల కదలికలు పెరుగుతాయి. హార్మోన్ల సమస్యలు సైతం హోమియో చికిత్సతో తొలగిపోతాయి. అంగస్తంభనలు లేకపోవడం వంటి సమస్య ఉంటే దూరమవుతుంది. మొత్తంగా సంతానలేమి కారణాలన్నీ దూరమయిపోయి సంతానం సిద్ధిస్తుంది.

మెడనొప్పిని ఎన్నాళ్లు భరిస్తారు?

బిజీ జీవనం, వ్యాయామం కొరవడటం, ఎక్కువ గంటలు కూర్చుండి పనిచేయడం, ఎక్కువ దూరం టూ వీలర్‌లపై ప్రయాణించడం వంటి కారణాల వల్ల మెడ నొప్పి, భుజం నొప్పితో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ సమస్యకు హోమియోలో మంచి ఫలితాలను ఇచ్చే మందులున్నాయి.

మెడనొప్పి : ద్విచక్ర వాహనం ఎక్కువగా నడిపే వారిలో, సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో సర్వైకల్ స్పాండిలోసిస్ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఎముకల్లో అరుగుదల, ఎముకల లోపల జిగురుపదార్థం(కార్టిలేజ్) తగ్గడం వలన, ఎముకల బలం, సాంద్రత తగ్గుతుంది. ఫలితంగా కండరాలనొప్పి, మెడ తిప్పలేకపోవడం, చేతులు లాగడం జరుగుతుంది. మెడ నుంచి భుజాలు, చేతులకు నొప్పి, తిమ్మిర్లు వ్యాపిస్తాయి. చేతి కండరాలు బలహీనపడటం, కళ్లు తిరగడం ఉంటుంది.

భుజంనొప్పి: సాధారణంగా గాయాల బారినపడినపుడు భుజం ఎముక దగ్గర ఉండే లిగమెంట్ చిరిగిపోతుంది. ఫలితంగా షోల్డర్ జాయింట్ డిస్ లోకేట్ అవుతుంది. ఈ సమస్యను అలాగే వదిలిస్తే జాయింటు మొత్తం అరిగి ఆర్థరైటిస్ డెవలప్ అవుతుంది. కొందరిలో రెండు ఎముకల మధ్య గ్యాప్ తగ్గిపోతుంది. ఫలితంగా ఎముక రాపిడికి గురై తీవ్రమైన నొప్పి ఏర్పడుతుంది. ఈ సమస్యను రొటేట్ కఫ్ టేర్ అంటారు. రిపీటెడ్ మూవ్‌మెంట్స్ చేసే వారిలో టెన్నిస్ ఎల్బో సమస్య కనిపిస్తుంది. భుజం నొప్పికి ఇది కూడా కారణమే.

హోమియో వైద్యం : ఏ కారణం చేత మెడ, భుజం నొప్పి వస్తున్నా హోమియో మందులు పరిష్కారాన్ని చూపుతాయి. నొప్పి నివారణ మాత్రలు తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తాయి. కానీ హోమియో వైద్యం శాశ్వత పరిష్కారాన్ని చూపుతుంది.

ADVT

రాతప్రతులు - 5

చెట్టు బెరళ్ళు

చెట్టు బెరళ్ళపై రాయటమనేది కేవలం భారతదేశానికి ప్రత్యేకమైనది. హిమాలయ ప్రాంతాల్లో తప్ప ఇంక ఎక్కడా బెరడు రాతప్రతులు లభ్యంకావు. వీటిని 'భోజపత్రాలని', 'భూర్జపత్రాలని' అంటారు. వీటిని పవిత్ర గ్రంథాల రాతప్రతుల తయారీకి ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ రాతప్రతులు ఎక్కువగా కశ్మీర్, చుట్టుపక్కల ప్రాంతాల్లోనే దొరికాయి. అక్కడ ఉండే పండితుల ఇళ్ళలో మంత్రాలు, ప్రార్థనలు తదితర విషయాలతో కూడిన ప్రతులు లభ్యమయ్యాయి. కలబంద చెట్టు బెరడు నుంచి తయారుచేసిన పత్రాలను సాంచిపట్ అంటారు. బ్రహ్మపుత్ర లోయ ప్రాంతాలలో కూడా ఎక్కువగా ఈ బెరడుపైనే రాసేవారు. భారతదేశంలో లభ్యమైన అతిప్రాచీన రాతప్రతులు బెరడుపై రాసిన రాతప్రతులే. ఈ ప్రతుల్లో బౌద్ధ సూత్రాలు, జానపద కథలు, తత్వశాస్త్రం, వైద్యానికి సంబంధించిన ఎన్నో విషయాలున్నాయి. అలాగే సంస్కృతం, చీనీ, కొరియన్, జపనీస్, టిబెటన్ భాషల్లో సాహిత్య వికాసానికి సంబంధించిన ఎన్నో విషయాలున్నాయి.

'రైనాసెరాస్ సూత్ర' అన్న రాతప్రతి ఏకాంతం వల్ల కలిగే లాభాలతో పాటు, మిత్రుల మైత్రికి సంబంధించిన అంశాలను విశ్లేషిస్తుంది. ఒక మీటరు పొడవుండి, 72 వరుసలున్న ఈ రాతప్రతిని చదవటానికి నాలుగేళ్లు పట్టింది. ఈ ప్రతుల వల్లనే ఖరోష్ఠి లిపి గురించి తెలిసింది. కొత్త భాష 'గాంధారి' పరిచయమైంది. విశ్లేషకులు ఈ ప్రతులను ఒకటి లేదా రెండవ శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు. ఈ రాతప్రతుల్లో బ్రహ్మవైవర్త పురాణం, ఖరోష్టి, ధమ్మపద, కావ్యప్రకాశిక, కృష్ణస్తుతి, బక్షాలి ముఖ్యమైనవి.

పత్తి ఆకులు/ వస్త్రాలు

అలెగ్జాండర్ రాసిన 'ఇండిక' గ్రంథంలో పత్తి ఆకులు, వస్త్రాలపైన రాసిన ప్రాచీన రాతప్రతి గురించి ఉంది. పత్తితో చేసిన వస్త్రాలను, పత్రాలను, 'తూళపత్రాలు' అంటారు. జైన సూత్రాలు, జైనులకు సంబంధించిన విషయాలు వీటిపై ఎక్కువగా రాయబడినట్లు తెలుస్తుంది.

బెంగాలి లిపిలో రాయబడిన ఒకే ఒక్క రాతప్రతి 93 పత్రాలతో వడోదర ప్రాచ్యసంస్థలో ఉంది. ఇది విక్రమార్కుని యుగంలో రాసినట్లుగా పేర్కొన్నారు. తొమ్మిదవ శతాబ్దానికి చెందిన అరబిక్ రాతప్రతులు కూడా ఉన్నాయి. ఇవి బ్రిటన్ మ్యూజియంలో భద్రపరచబడి ఉన్నాయి. సిల్కు వస్త్రాలపై ఖరోష్టి లిపిలో ఉన్న శాసనాలను కూడా కనుగొన్నారు. స్టీవెన్ అనే వ్యక్తి ఖరోష్టి లిపిలో రాసి ఉన్న తెల్లని సిల్కు వస్త్రాన్ని కనుగొన్నారు. కలంకారీ రాతప్రతులు కూడా వస్త్రాలపై రాయబడ్డాయి.

- డా. పాలెపు సుబ్బారావు,
98499 56036

మిక్చర్ పొట్లం

బొమ్మలు : **వెంకట్**

వచ్చినా పోయినా ఇవ్వాల్సిందే!

"మన అల్లుడుగారు కొత్త బైక్ కొనిస్తే గాని దసరా పండక్కి రానని అలిగితే .. అప్పో సప్పో చేసి కొనిచ్చాం. మరి పండగైపోయి వారమైనా కదలడేం?" అనుమానం వ్యక్తపరచాడు వీరభద్రం.

"లాప్‌టాప్ కొనిస్తేగాని ఇల్లు కదలనని మన అమ్మాయితో చెప్పాడటండీ" తల బాదుకుంది అన్నపూర్ణమ్మ.

పేరు మార్చాలి!

"మీ ఇంటినిండా చీమలే .. మందు చల్లించలేకపోయారా?" సలహా ఇచ్చింది సుజాత.

"లాభం లేదు సుజాతా .. ఇంటి ముందు 'స్వీట్‌హోం' అనే అక్షరాలు ఉన్నంత కాలం వాటిని బయటికి పంపడం అంత సులభం కాదు .." వాపోయింది అరవింద.

ముందు జాగ్రత్త చర్య

"సార్ .. చిక్కడపల్లిలో ఒకావిడ తన భర్తను రోకలితో కొట్టి చంపినట్టు సమాచారం తెలిసి హుటాహుటిన ఇక్కడికి చేరుకున్నాను - దిస్ ఈజ్ ఫర్ యువర్ ఇన్ఫర్మేషన్" వాకీ టాకీలో పై అధికారికి చెప్పాడు పోలీసు.

"ఆవిడ భర్తను ఎందుకు చంపిందో కనుక్కున్నావా?" అడిగాడు ఎస్.ఐ.

"ఆవిడ కడిగిన ఇల్లు తొక్కేశాడన్న కోపంతో రోకలి విసిరేసిందని చుట్టుపక్కల జనం చెబుతున్నారు సార్" వివరించాడు పోలీస్.

"వెంటనే ఆవిడ్ని అరెస్టు చెయ్ .. " ఆర్డరేశాడు ఎస్.ఐ.

"ఆవిడ ఇంకా ఇంట్లోనే ఉందండి. లోనకి వెళ్దామంటే ఇల్లింకా ఆరలేదు ..." చెప్పాడు పోలీస్.

అడ్జెస్ట్ అవుతాన్లెండి!

"హలో .. నేను ఆన్ లైన్లో బుక్ చేసిన అండర్ వేర్స్ వచ్చాయి. కానీ వాటికి పెద్ద పెద్ద పెద్ద రెండు రంధ్రాలున్నాయి" చెప్పాడు తిమ్మన్న.

"సారీ సార్. పొరపాటైంది. వెంటనే రీప్లేస్ చేస్తాం" జవాబిచ్చింది కస్టమర్ కేర్ అమ్మాయి.

"పర్లేదు లెండి. ఆ కన్నాల్లో నా కాళ్లు పెట్టుకుంటున్నా ..." చెప్పాడు తిమ్మన్న.

ఛాయా'చిత్రం'

"ఎవరైనా వచ్చి ఊపండిరా ..."

జైల్లో ఏం కనిపెట్టగలం?

"న్యూటన్ చెట్టుకింద కూర్చుని గురుత్వాకర్షణ శక్తిని కనిపెట్టాడు. దీన్ని బట్టి నీకు ఏమర్థయింది?" అడిగింది టీచర్ వినోదిని.

"ఇలా క్లాసులోనే కూర్చుంటే కొత్త విషయాలు ఏవీ కనిపెట్టలేమని ..." అసహనంగా చెప్పాడు విద్యార్థి విద్యాధర్.

వెరీ సింపుల్!

"కోడి నిర్వచనం చెప్పు?" అడిగింది టీచరమ్మ.

"కూస్తే గడియారం, కోస్తే ఫలహారం" చెప్పాడు బంటీ.

మనసు మాట వినదు

"ఏమండీ .. ముంతాజ్ పోయాక షాజహాన్ తాజ్‌మహల్ కట్టాడు. ఒకవేళ నేను పోయాననుకోండి .. ఏం కడతారు?" గోముగా అడిగింది ఆనందలక్ష్మి.

"మరో అమ్మాయి మెడలో తాళి కడతాను" మనసులో మాటను అనుకోకుండా బయటపెట్టాడు ఆనందవిహారి.

నిలువుదోపిడి

"ఆపరేషన్ అయ్యాక నువ్వు నడుచుకుంటూ ఇంటికి వెళ్లవచ్చు" చెప్పాడు డాక్టర్.

"అంటే .. ఆటోకి కూడా డబ్బులు మిగలవా డాక్టర్?" భయంగా అడిగాడు పేషెంటు.

బుర్రుండాలోయ్!

"యుద్ధానికి వెళుతూ బుల్లెట్ ప్రూఫ్ వేసుకోవాలి గాని దోమతెర ముసుగేసుకుని వెళ్తారా ఎవరైనా?" ఆశ్చర్యపోయాడు శేషాచలం.

"దోమలే దూరలేనప్పుడు బుల్లెట్ ఎలా దూరుతుందో కాస్త ఆలోచించు" తెలివిగా ప్రశ్నించాడు వెంకటాచలం.

ఈ నగరానికేమయింది ..!

ఈ వారం కవిత

కురిసీ కురిసీ అలసిపోయిన నింగి
నిశ్శబ్దంగా శ్వాస ఎగపోస్తున్నట్లుంది
తెల్లని మంచు బిందువులోకి
ఎర్రని ద్రావకమేదో ప్రవహిస్తోంది
చౌరస్తాలో తగలబడుతున్న యవ్వనపు టైరు
నగర దేహపు కమురు వాసనేస్తుంది
కోపం అసహనం కరుకుదనం
పచారీ కొట్లో రోజువారీ సరుకులతో పాటు
పొట్లాలుగా చుట్టబడుతోంది
ఎడతెరపి లేకుండా కురుస్తున్న
వాహనాల రణగొణ ధ్వనుల్లో
జీవితపు అంబులెన్సు శ్మశానం కేసి
దారి మళ్లుతోంది
వివిధ రకాల మాస్కులు ధరించిన
పరిచయమున్న ముఖాలే
ముఖం చాటేస్తూ తిరుగుతున్నాయి
కరచాలనాల్లో యంత్ర స్పర్శ
గరుకు గరుకుగా తగులుతోంది

ఆకాశం మేఘావృతమయినప్పుడల్లా
నగరం గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి
చిన్న వర్షానికి నగరం
ఊపిరితిత్తుల్లోకి నీరు చేరుతుంది
వాయు కాలుష్యం, జల కాలుష్యం
మానసిక కాలుష్యం
రాజకీయ కాలుష్యం
సమస్త కాలుష్యాల నడుమ
నగరం ఊపిరి సలపని
టీబీ రోగిలా దగ్గుతోంది
తమ స్థావరాలను ఆక్రమించిన
అపార్టుమెంట్లను చూసి
వర్షమొచ్చినపుడల్లా
నీటి పాము ఇంట్లోనే బుసకొడుతూ
రద్దీ జీవనాన్ని కాటేస్తోంది.
దళారుల భూవ్యాపార పరమపద సోపానంలో
పాము మింగిన పల్లపు ప్రాంత బతుకులు
తమ గూళ్లనిండా చేరిన
కన్నీటిని ఎత్తి పోసుకుంటున్నాయి



ఆకాశం కురిసినప్పుడల్లా నగరం
నీటి మీద ఉబ్బిన శవమై తేలుతోంది
అర్థంకాని సామాన్య జన జీవనం
జవాబు దొరకని ప్రశ్నొకటి సంధిస్తోంది
ఈ నగరానికేమయింది ..?
కొత్తగా రూపుదిద్దుకుంటున్న మరో నగరం
తనని తాను చూసుకుంటూ
ఉలిక్కిపడుతోంది ..!

● ఆర్కే సార్ 'కొత్తపలుకు' చదివాక.

– చిత్తలూరి, 91338 32246

అనుగ్రహం

9-15 అక్టోబర్ 2016

డాక్టర్ పి.ఎ.రామన్

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. వ్యవహారాల్లో ప్రతికూలతలు తొలుగుతాయి. పెద్దల సలహా పాటిస్తారు. ఖర్చులు పెరిగినా ధనానికి లోటుండదు. పనులు నిదానంగా సాగుతాయి. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి వైఖరిలో ఆశించిన మార్పు సంభవం. ఆహ్వానాలు, నోటీసులు అందుకుంటారు. సంతానం భవిష్యత్తుపై శ్రద్ధ వహించండి. శనివారం నాడు వాగ్వాదాలు, భేషజాలకు పోవద్దు. కొన్ని విషయాలు చూసీచూడనట్టు ఉండాలి. స్వల్ప అస్వస్థతకు గురవుతారు.

వృషభం : కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు

విజ్ఞతతో వ్యవహరించండి. ఎవరినీ తక్కువ అంచనా వేయొద్దు. అవకాశాలను తక్షణం వినియోగించుకోండి. సలహా కంటె సొంత నిర్ణయాలే శ్రేయస్కరం. పనులు మొండిగా పూర్తి చేస్తారు. ఆది, సోమ వారాల్లో కొన్ని సంఘటనలు మనస్థిమితం లేకుండా చేస్తాయి. ఖర్చులు అధికం, ప్రయోజనకరం. పరిచయస్తులు ధనసహాయం అర్థిస్తారు. మీ ఇష్టాయిష్టాలను సున్నితంగా తెలియజేయండి. ఉద్యోగ ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వృత్తి వ్యాపారాల్లో పురోభివృద్ధి సాధిస్తారు.

మిథునం : మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు

శుభవార్త వింటారు. యత్నాలకు పరిస్థితులు అనుకూలిస్తాయి. పనులు ఉత్సాహంగా పూర్తి చేస్తారు. ధనప్రాప్తి, వస్తులాభం, వాహనయోగం. ప్రేమానుబంధాలు బలపడతాయి. మంగళ, బుధ వారాల్లో చెల్లింపులు, చెక్కుల జారీలో జాగ్రత్త. అయినవారితో సంప్రదింపులు జరుపుతారు. మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. వ్యాపారాల్లో ఆటంకాలను అధిగమిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు.

కర్కాటకం : పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ధనలాభం ఉంది. పట్టుదలతో అనుకున్నది సాధిస్తారు. శుభకార్యం నిశ్చయమవుతుంది. కొత్త యత్నాలు ప్రారంభిస్తారు. పనులు వేగవంతమవుతాయి. ఆది, గురు వారాల్లో పత్రాలు, నగదు జాగ్రత్త. స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన బలపడుతుంది. ఉన్నత పదవులు, బాధ్యతలు స్వీకరిస్తారు. గౌరవ ప్రతిష్ఠలు పెంపొందుతాయి. మొహమ్మాటాలు, పొగడ్తలకు లొంగవద్దు. ప్రత్యర్థులతో జాగ్రత్త. గుట్టుగా యత్నాలు సాగించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

యత్నాలు ఫలిస్తాయి. రావలసిన ధనం అందుతుంది. పరిచయాలు, వ్యాపకాలు పెంపొందుతాయి. విలాసాలకు బాగా వ్యయం చేస్తారు. గృహంలో సందడి నెలకొంటుంది. ఆప్తులతో ఉల్లాసంగా గడుపుతారు. మంగళ, శని వారాల్లో పనులు హడావుడిగా సాగుతాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. పెద్దలతో సంప్రదింపులు జరుపుతారు. మీ అభిప్రాయాలకు స్పందన లభిస్తుంది. సంతానం ద్వారా శుభవార్తలు వింటారు. ఎగుమతి, దిగుమతి రంగాల వారికి పురోభివృద్ధి.

కన్య : ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1,2 పాదాలు

ఆశయం నెరవేరుతుంది. పరిచయాలు ఉన్నతికి తోడ్పడతాయి. సకాలంలో పనులు పూర్తి చేస్తారు. ఖర్చులు పెరిగినా ఇబ్బంది ఉండదు. గురు, శుక్ర వారాల్లో తొందరపాటు నిర్ణయాలు తగవు. పెద్దల సలహా పాటించండి. దంపతుల మధ్య ఏకాభిప్రాయం నెలకొంటుంది. వృత్తి ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత వహించండి. అధికారులకు ధనప్రలోభం తగదు. నిరుద్యోగులకు సదవకాశం లభిస్తుంది. వ్యాపారాల్లో ఆశించిన లాభాలు గడిస్తారు. నీలి, ఎరుపు రంగు వస్త్రాలు శుభదాయకం.

తుల : చిత్త 3,4; స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

వ్యవహారాల్లో ప్రతికూలతలు తొలుగుతాయి. ప్రియతములతో సంప్రదింపులు జరుపుతారు. మీ అభిప్రాయాలకు స్పందన లభిస్తుంది. ఖర్చులు సామాన్యం. రావలసిన ధనం అందుతుంది. రుణ విముక్తులవుతారు. శుభకార్య యత్నాలు ప్రారంభిస్తారు. ఒక సమాచారం ఆలోచింపచేస్తుంది. శనివారం నాడు మంచికి పోతే చెడు ఎదురవుతుంది. పనులు ముందుకు సాగవు. మీపై శకునాల ప్రభావం అధికం. ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత అవసరం. నిరుద్యోగుల కృషి ఫలిస్తుంది.

వృశ్చికం : విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థిక అంచనాలు ఫలించవు. ప్రతి వ్యవహారం ధనంతో ముడిపడి ఉంటుంది. అయినవారే మీ వైఖరిని తప్పుపడతారు. పట్టుదలతో శ్రమించిన గాని పనులు పూర్తి కావు. ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. సన్నిహితుల సాయంతో ఒక సమస్య సానుకూలమవుతుంది. ఆరోగ్యం సంతృప్తికరం. పదవులు, బాధ్యతల నుంచి తప్పుకుంటారు. ముఖ్యమైన పత్రాలు అందుతాయి. గృహ నిర్మాణాలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగస్తులకు కొత్త సమస్యలెదురవుతాయి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఈ వారం సంప్రదింపులకు అనుకూలం. ఏకపక్ష నిర్ణయం తగదు. పెద్దల సలహా పాటించండి. ప్రయత్నపూర్వకంగా అవకాశాలు కలిసివస్తాయి. నిలిపివేసిన పనులు పూర్తి చేస్తారు. ఖర్చులు సామాన్యం. పొదుపు పథకాలు, పెట్టుబడులు లాభిస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. సంతానం కదలికలపై దృష్టి సారించండి. పరిచయాలు, బంధుత్వాలు బలపడతాయి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు

అన్ని రంగాల వారికి యోగదాయకమే. పరిచయాలు ఉన్నతికి దోహదపడతాయి. శుభకార్యం నిశ్చయమవుతుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాల్లో కచ్చితంగా ఉండాలి. స్తోమతకు మించి హామీల్వివద్దు. యత్నాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. ఆది, సోమ వారాల్లో పనులు సాగక విసుగు చెందుతారు. స్థిరాస్తి మూలక ధనం అందుతుంది. ఖర్చులు విపరీతం, ప్రయోజనకరం. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది.

కుంభం : ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

వ్యవహారాలు మీ ఇష్టానుసారమే సాగుతాయి. నిర్దిష్ట ఆలోచనలతో ముందుకు సాగుతారు. యత్నాలకు పరిస్థితులు అనుకూలిస్తాయి. ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. విలాసాలకు బాగా వ్యయం చేస్తారు. విలువైన వస్తువులు, నగదు జాగ్రత్త. మంగళ, బుధ వారాల్లో ఎవరినీ అతిగా విశ్వసించవద్దు. అనుకోకుండా కొన్ని పనులు పూర్తవుతాయి. శ్రీమతి లేక శ్రీవారి వైఖరిలో మార్పు సంతోషాన్నిస్తుంది. విదేశీ విద్య, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్తులకు ధనప్రలోభం తగదు.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

కలిసివచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోండి. ఎవరినీ సలహా అడుగవద్దు. స్వయంకృషితో రాణిస్తారు. అభియోగాలు, అపనిందలు తొలగిపోగలవు. గురు, శుక్ర వారాల్లో దుబారా ఖర్చులు అధికం. పనుల ప్రారంభంలో ఆటంకాలెదుర్కుంటారు. ఆహ్వానాలు, నోటీసులు అందుకుంటారు. దంపతులకు కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ఆరోగ్యం సంతృప్తికరం. సంతానం విజయం సంతోషాన్నిస్తుంది. వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. ఉద్యోగస్తులకు ఏకాగ్రత ప్రధానం.

అవునా!

విలువిద్యలో ఇప్పటివరకూ అత్యంత కచ్చితంగా గురి చూసి కొట్టిన దూరం 230 గజాలు. ఈ రికార్డు మాట్ సుట్జ్‌మాన్ అనే అతడి పేరిట ఉంది. అయితే విశేషం ఏమిటంటే అతనికి చేతుల్లేవు. భుజం, కాళ్లతోనే బాణం సంధిస్తాడు.

b పిల్లి శరీరంలోని ఎముకల్లో పదిశాతం తోకలోనే ఉంటాయి

పిక్సర్ అనే ప్రఖ్యాత యానిమేషన్ సంస్థ సిబ్బంది 'ఫైండింగ్ నెమో' అనే సినిమాకు పనిచేసే ముందు 'ఫిష్ బయాలజీ' క్లాసులకు హాజరయ్యారట!

b చైనాలో ప్రతీ 30 సెకన్లకు ఒక శిశువు అంగవైకల్యంతో పుడుతోంది.

b వైన్‌లో ఉన్న ఆల్కహాల్ కంటే మౌత్‌వాష్‌లో ఉండే ఆల్కహాల్ శాతం ఎక్కువ.

ప్రపంచ ప్రసిద్ధ మోనాలిసా చిత్రంలో ఆమెకు కనుబొమలు, కనురెప్పల వెంట్రుకలు ఉండేవని 2007లో ఓ ఇంజనీర్ తన హై రెజల్యూషన్ స్కానర్ ఉపయోగించి కనుగొన్నాడు. కానీ ఆ పెయింటింగ్‌ని అతిగా శుభ్రం చేయడం వల్ల అవి పోయాయంటున్నాడతను.

b ఏసుక్రీస్తు కంటే ముందే పుట్టిన చెట్లు ఈ భూమ్మీద ఇంకా పద్నాలుగు ఉన్నాయి.

అదృష్ట రత్నజ్యోతి

రమేశ్చంద్ర మహర్షి

సెల్ : 92465 82255, ఫోన్ : 040-6522 5554

కె.ఎ.కె., జమ్మలమడుగు

నా జన్మకుండలి సంపూర్ణంగా, నిర్మొహమాటంగా వివరించగలరు.

మీ జన్మకుండలి ప్రకారం- నక్షత్రం శతభిషం. రాశి కుంభం.

యోగాలు : 1. మాలవ్యా మహాపురుష యోగం. 80 శాతం పనిచేస్తుంది. రాహువుకు ఎంతగా రెమిడీస్ పాటిస్తే ఈ యోగం అంతగా ఉపయోగంలోకి వస్తుంది. 2. వేశి యోగం. ప్రబలంగా ఉంది.

అదృష్టాన్ని పెంచాలా, అలాగే ఉంచాలా అన్న సందిగ్ధంలో ఉన్న బృహస్పతి. ఆయనకు సరయిన రెమిడీస్ పాటిస్తే తప్ప అదృష్టానికి ఒక దిశా నిర్దేశం జరగదు. అయితే జరిగేట్టు చేసేది ఇక్కడ మాలవ్యా యోగం. మిగిలిన మూడు రాశుల్లో ఎక్కడ ఈ యోగం ఉత్పన్నమై ఉండి ఉన్నా ఈ శక్తి కలిగి ఉండడం సాధ్యపడేది కాదు! అయితే బుధుని వలన ఈ అదృష్టమనేది విదేశాల్లో ఉంటేనే... ఉత్పన్నమైనా, ఉధృతమైనా! అలా విదేశాల్లో ఉంచే పోర్ట్‌ఫోలియో గురు శని బుధులకు ముగ్గురికీ ఉండడం యోగం! విదేశాలకు చేర్చేది రవి గురువులు. ఇక్కడ ఇంజినీరింగ్ ఇచ్చేది శని, గురు కుజులు. ధన వర్షం కురిపించేది కేతువు. ధనం విషయంలో మళ్లీ ఒక నిబంధన. విదేశాల్లో ఉండాలి. లిక్విడ్ క్యాష్ ఫారెన్ కరెన్సీలోనే ఉండాలి! ఇక్కడ ఇండియన్ కరెన్సీలో దాచాలనుకుంటే చిల్లిగవ్వ కూడా వెనకేయడం జరగదు, రుణగ్రస్తం కాకుంటే సంతోషమే!

దశా నిర్దేశం : 1. గురు దశ విదేశ యానాన్నిస్తుంది. 2. శని దశ విదేశం, స్వదేశం రెండూ అన్నట్టుగా ఉంటుంది. 3. బుధ దశ మొత్తం తిరిగి విదేశాల్లోనే ఉండాల్సి ఉంటుంది.

4. 2012 ఫిబ్రవరి నుండి 2014 అక్టోబర్ మధ్య సరైన ఉద్యోగం రాక, అర్థం కాని మానసిక ఉద్విగ్నతకు అప్పుడప్పుడూ లోనవ్వడం జరుగుతుంది. అలాగే అటు విదేశ యానమూ ముడిపడదు.

5. 2014 అక్టోబర్ నుండి 2015 జులై వరకూ గురువులో రవి. విదేశంలో ఉద్యోగ ప్రాప్తి.

6. ఇక వివాహం. పప్పులో కాలేయడం నివారించలేని విషయం. వివాహశ్చ వివాదశ్చ సమయోరేవ శోభతే! కయ్యానికైనా వియ్యానికైనా సమ ఉజ్జీ కావాలి! ద్వికళత్ర దోషం. కుజ దోషం. పరిహారాలు పనిచేయని పరిస్థితి. 2016 నవంబర్ నుండి 2017 అక్టోబర్ మధ్య వివాహం. డే ఒన్ నుండి... ఫ్రమ్ ద వర్డ్ గో... యుద్ధ మేఘాలు. వివాహం విహంగమై కోర్ట్ ఆవరణలో వాలుతుంది. ఫలితం విడాకులు. స్టీలూ సిమెంట్‌లా కలిసి పోవలసిన బంధం ఇలా అవ్వడానికి మీ స్లిపాఫ్ టంగ్ మొదటి కారణ మవుతుంది. రెండు... కుటుంబ సభ్యులు.

7. 2017 అక్టోబర్ నుండి 2020 మార్చ్ వరకూ గురువులో రాహువు. బైగాన్స్ ఆర్ బైగాన్స్! గతస్య శోచనం నాస్తి!! అనుకుంటేనే జీవితం ముందుకు నడుస్తుంది. దానితో పునర్వివాహం, సంతానం. అయితే ఇక్కడ విశేషం... భార్య విదేశీ వనిత కావడం! నిజానికి ఇదే రెమిడీ కూడా!

8. 2020 మార్చ్ నుండి 2023 ఫిబ్రవరి మధ్య రెండో సంతానం. మళ్లీ ఆడపిల్ల.

అదృష్ట దిక్కు : ఈస్ట్ ఫేసింగ్ ఇంట్లో వద్దంటే ధనం. అయితే అది దోసిట్లో నీరు. వెస్ట్ ఫేసింగ్ అయితే స్పిరిట్యువల్ బెంటాఫ్ మైండ్. సౌత్ ఫేసింగ్ ఇంట్లో ఉంటే విదేశాలకు తోసేస్తుంది. మొదటిసారి విదేశ యానం చేసే సమయంలో మీరున్నది సౌత్‌ఫేసింగ్ ఇల్లు కావడం మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నార్త్ ఫేసింగ్ అయితే ఒకలాంటి ప్రశాంతత.

శక్తియుక్తులు : వాక్కు జాగ్రత్త. టూ ఈజ్ కంపెనీ, త్రీ ఈజ్ క్రౌడ్ అన్న విషయం దగ్గర నుండి మీరు జాగ్రత్తపడాలి. దానం నిధాన మనుగామి... ఉన్నంతలోనే దానం చేయాలి. మీ మేధస్సంతా ధనం కాపాడుకోవడంలో చూపించాలి.

"క్షీణాత్పుత్రాః పలాయంతే/ దారా గచ్ఛంతి చాన్యతః" ధనముంటేనే భార్యయినా, పిల్లలైనా ప్రేమించేది!!!

పుస్తక ప్రపంచంలో ఒక మహా ఆవిష్కారం **'అధినేత'**. 1992లో సంచలనం సృష్టించిన **రమేశ్చంద్ర మహర్షి** విరచిత **'అధినేత'** ఇప్పుడు మార్కెట్‌లో మళ్లీ విడుదలయింది. **అధినేత, మహాసముద్రం** ప్రతులు అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో లభిస్తాయి.
Advt

ఈ వారం కథ

రాత్రి భోజనాల తర్వాత చేయి తుడుచుకొంటూ వీధిలోకి నడిచాను. ఆకాశం నిండా వాన మోడాలు కమ్ముకొని ఉన్నాయి.

ఎదురుగా వేపచెట్టు కింద అరుగు నిండా జనాలు కూచుని యవ్వారాలు చేస్తున్నారు.

పడమటి గాలుల పోడుకు చెట్లకొమ్మలు అల్లల్లాడుతున్నాయి.

సేద్దెగాడు

1 సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి

మృగశిర దాటి ఆర్ద్ర కార్తె వచ్చింది. సన్న సన్న తుంపర్లు రాలుతూ ముంగిళ్ళు చల్లబడ్డాయి గాని ఒక్క పదును వాన కూడా కురవలేదు. బీళ్ళు పచ్చబడలేదు. ఎండిన గడ్డిపాదులు చిగురించి బర్రెగడ్డికి ఎదగటం మాట అటుంచి గొర్రెగడ్డిగా కూడా మారలేదు.

రెండేళ్ళ నుంచి కరువు తాండవిస్తూ ఉంది. ఈ యేడు సకాలంలో వానలు కురుస్తాయనీ, చెరువులన్నీ నిండి అలుగులెత్తుతాయనీ వాతావరణ శాస్త్రజ్ఞుల నుంచి సిద్ధాంతుల దాకా అందరూ నమ్మకంగా చెబుతున్నారు.

నేల దప్పిగొని ఉంది. అంతులేని దాహంతో అలమటిస్తూ ఉంది. ఇప్పుడొక పెద్ద వాన కావాలి. వంకలు వాగులు పొంగి, చెరువులు దొరువులు నిండి, భూగర్భజలాలు పెరిగే వాన.

ఆ విషయాలే మాట్లాడుకొంటున్నారు అరుగు మీద కూచున్నవాళ్ళు. పాలెండిన బర్రెల్ని చాలావరకు అమ్మేసుకొన్నారు. అవన్నీ దాదాపుగా కటిక అంగళ్ళకే పోతున్నాయని అందరికీ తెలుసు. అయినా తప్పని పరిస్థితి. ఎవరి కళ్ళల్లో కూడా పిడికెడు ఎండుగడ్డి పోచల్లేవు. గొల్లలు గొర్ల మందల్ని బతికించుకునేందుకు నల్లమల కొండలకు తోలుకెళ్ళారు.

ఒకప్పుడు ఇంటికొక కాడి ఉండేది. ఎద్దులగాళ్ళు ఇంట్లో భాగమై ఉండేవి.

"వంద కాండ్లున్న ఊర్లో ఇప్పుడు ఎద్దనేది లేకపాయె..." బాధగా అన్నాడు సుబ్బన్న.

"వాటిని సాకి సగదీదేదెవుడు? వాటెనక పగులంతా దుక్కిపెల్లల్లో నడిచే మొగోడుండాడా ఇప్పుడు?" గురయ్య ప్రశ్న.

"అదో... మా ఓబులేసుగాడు ఒక్కడు తప్ప..." అంటూ దుబ్బెంగటన్న సవరించాడు. "ఈ కాలానికి మావోడొక్కడేనబ్బా మొగోడు. కాడెద్దులు బెట్టి సేద్దెం జేస్చాండాడంటే పోతుపాలెగాని కిందే లెక్క..."

"ఎంత పాలెగాడయితే ఏమి-పిల్లనిస్చానని వచ్చే దిక్కే లేకపాయె... తిరిగి తిరిగి కాల్లరిగిపాయె నర్సన్నకయితే..." సుబ్బన్న సానుభూతిగా అన్నాడు.

"ఆ చింతా తీరిందిలేవోయ్ ఈ గురమామ పున్నెన..." దుబ్బెంగటన్న అన్నాడు.

"ఎట్టా?..." లేచి దగ్గరగా వచ్చాడు మేకలోల్ల మునెయ్య.

"పెండ్లి కుదిరిన్లే..."

"ఏ ఊరికాడ?"

"మామిల్లపల్లె కాడ..."

ఆ విషయం నాగ్గూడా ఈ రోజు సాయంత్రమే తెలిసింది. నర్సయ్య వచ్చి చెప్పాడు. దసరా ముహూర్తాల్లో పెళ్ళి ఖాయం చేస్తారుట.

"వానికేం... పిల్లోడు బాగుండాడు గదా! ఏదో... కాలం కలిసి రాక ఆలస్యమైంది గాని..." అన్నాను.

"బాగొక్కటేనా... ఎంత మంచి పనిమంతుడనీ! పొలమూ ఇండ్లూ దప్ప ఏమన్నా ఎరుగునా? ఎంత మంచి సేద్దెగాడనీ! పైరుపంటలు తప్ప యింగొకటి రుచెరుగునా? నాగేలి కొంద్ర జేస్చే అదేపనిగా నిలబడి సూడబుద్ధయిద్దే ఎవురికైనా! ఈ రోజుగ్గూడా ఎద్దల సేద్దెం యిడ్సలేదంటే ఎంత ఓపికున్న సేద్దెగాడో సూడండి..." దుబ్బెంగటన్న అన్నాడు గొంతులో కొంత గర్వం రెపరెపలాడుతోండగా. ఓబులేసు అతని తమ్ముని కొడుకే.

వెంటనే గురయ్య అందుకొన్నాడు. "ఓరె నాయనా! ఆ మాట అనగాకురా..." అన్నాడు లోగొంతుకతో. "సేద్దెగాడని గట్టిగా అనేవు పిల్లనిచ్చే వాల్లకు తెలుస్చే ఎగరగొడ్తారు..."

ఉలికిపాటుగా చూశాను అటుకేసి.

చెతురుగా అంటున్నాడో నిజంగానే పలుకుతున్నాడో అర్థంగాలేదు నాకు.

"ఏంది గురమామా అట్లంటావు?" దుబ్బెంగటన్న నొచ్చుకొన్నాడు. "పనిమంతుడు మామా మావోడు..."

"మల్లా అదే మాటంటావు బుద్ధిలేకండా..." లోగొంతుకతో అరిచాడు గురయ్య. "సెబుతే అర్థంగాదు నీకు. తెలివిలేన్నాయాలివి. సేద్దెగాడని తెలిస్చే ఖాయంగా పిల్లనెగరగొడ్తారు. నువు జెప్పేంత యావున్న సేద్దెగానికి ఎవరూ పిల్లనియ్యరు.." అంటూ అరుగు మీంచి లేచాడు.

నాకైతే నోట మాట రాలేదు.

కదిలిపోతూ ఉన్న గురయ్య కేసి తదేకంగా చూస్తుండిపోయాను.

"సేద్యగాడని కాకుండా ఏమని చెప్పివుంటారు ఓబులేసు గురించి?"

•••

సాయంత్రం మా కుంటలకేసి నడుస్తూ ఉన్నాను.

కాలేజీ నుంచి ఇళ్ళకొచ్చిన పిల్లలు పుస్తకాల్ని గూట్లో పడేసి సైకిల్ తీసుకొని పొలం దగ్గరకెళ్ళి విరిచిపెట్టి ఉన్న ఎండుపుల్లల్నో, కోసి మోపుగట్టి ఉన్న పచ్చిగడ్డినో వెనక కట్టుకొని జమాయించి తొక్కుతూ రోడ్డుమీద ఎదురవుతున్నారు. కొందరు ఆడపిల్లలయితే తల్లులకు ఎదురెళ్ళి గడ్డిమోపుల్ని తమ తలలకు మార్చుకొని... పచ్చిబరువు ముందుకు తోస్తూ ఉంటే పరుగెత్తినట్టుగా ఇంటికేసి నడుస్తున్నారు.

పైరు మాట ఏమోగాని దుప్పటంత నేలలో పెంచుకొంటున్న పచ్చిగడ్డిని మాత్రం బతికిస్తున్నాయి బోరుబావులు.

జ్యోతివాగు వంకలోకి దిగి గట్టెక్కబోయేసరికి రెండు పొట్టేలు పిల్లల్ని వెంటేసుకొని వస్తూ ఎదురయ్యాడు గురయ్య. మెడమీదకు చెంగు విడిచి తలగుడ్డ చుట్టి ఉన్నాడు. చేతిలో పచ్చివాయిల మెల్లె ఉంది.

"కుంటలకాడికా రెడ్డే!" అడిగాడు.

"అవున్నా" చెప్పాను. "అది సరే గాని రాత్రి యేందన్నా అంతలావు మాటంటివి? సేద్దెగానికి పిల్లనిచ్చే వాడే లేడా!" గొంతులో పట్టనంతగా మల్లేడుతూ ఉన్న ఆశ్చర్యాన్ని ప్రశ్నగా మారుస్తూ అడిగాను.

"నిజమే!" చెప్పాడు గురయ్య. "ఎన్ని ఊర్లు తిరిగుంటా... ఎన్ని పెండ్లి పెత్తనాలు జేసింటా... ఏడీ... సేద్దెగానికి పిల్లనిచ్చేటోడు యాడుండాడు? ప్రతోడూ ఉద్దేగస్సున్నో యాపారాస్సున్నో సూస్తాండుగాని ఎద్దు ముడ్డి పొడ్సుకునే వాడంటే కండ్లెత్తి కూడా సూడ్డంలే... ఎన్ని అబద్ధపు కూతలు కుయ్యాల సేద్దెగానికి పిల్లను కుదర్సాలంటే! కూలోల్లతో పన్జేయించుకొంటాడనో, ఆడమనుసులకు ఇంట్లో పన్దప్ప బైటికి అడుగుబెట్టేది లేదనో, కూలోల్లకు సంగటి గూడా సేని కాన్నే పొయ్యిబెట్టి గెలికిస్పాడనో, మోటార్ సైకిల్లో తిరుగుతాడనో, అరసేయంత సెల్లు పట్టుకోనుంటాడనో, ఎన్ని అబద్ధాలోలే... ఆ రొంత తంతూ ముగిసినాక ఎన్ని తిట్లుదింటామో మాకే ఎరుక..."

"అట్లా అబద్ధాలాడ్డం తప్పుగదన్నా!"

"వాల్ల ఆశగూడా తప్పేలే రెడ్డీ!" అన్నాడు గురయ్య. "ఆ పిల్లకేమన్నా సదువు జెప్పించింటారా? లే... సెల్లు ఎట్ట వాడేదన్నా నేర్పించింటారా?... లే... మోటర్ సైకిల్ ఎనక ఎట్ట ఎక్కేదెన్నా అలబాటు సేసింటారా? లే... పెండ్లయ్యేదాకా గొడ్డులా పన్జేయించుకొని పెండ్లయినాన్నుంచి కూతురు సుగంగా ఉండాలనుకొంటారు. రైతు పనిలో బాగా నలిగిన పిల్లను రైతులిండ్లకు యియ్యరు. కాలమెట్టొచ్చెనో సూడు. మేం తప్పు జెయ్యడం లే... మిరపనారును మెట్ట నేలల్లో నాటి దోసెడు నీల్లు పోసి బతికించాలని సూస్తాండం. బురద మల్లల్లో నాటి దాని పానం తియ్యాలనుకోవడం లే..."

ఆయనకేసి అబ్బురంగా చూశాను.

"ఇంతజేసీ పెండ్లి కుదర్సినామా- యింగొకడెవుడో వొచ్చి పది తులాలు బంగారు సొమ్ములు పెట్టుకొంటామనో అదనో యిదనో ఆ పిల్లను ఎగరదన్నుకొని పోతారు. అట్టయిగాదూ ఐదారేండ్ల నుంచి ఎంత ఎతుకులాడ్తాన్నే ఓబులేసుకు పిల్ల దొరకంది... నర్సిగానికి ఏడుపొకటె తక్కువనుకో- కొడుక్కు పెండ్లయిద్దా కాదా అని. కడాకు ఖాయం జేసినాం... ఏమయిద్దో ఏమో సూడాల..." చెబుతూ పొట్టేలు పిల్లల వెనక కదిలాడు గురయ్య.

ఆయన చెప్పిన విషయాలన్నీ దృశ్యాలుగా మారి నా కళ్ళముందు కదలాడుతున్నాయి.

"వాల్ల ఆశగూడా తప్పేలే రెడ్డీ!" అన్నాడు గురయ్య. "ఆ పిల్లకేమన్నా సదువు జెప్పించింటారా? లే... సెల్లు ఎట్ట వాడేదన్నా నేర్పించింటారా?... లే... మోటర్ సైకిల్ ఎనక ఎట్ట ఎక్కేదెన్నా అలబాటు సేసింటారా? లే... పెండ్లయ్యేదాకా గొడ్డులా పన్జేయించుకొని పెండ్లయినాన్నుంచి కూతురు సుగంగా ఉండాలనుకొంటారు. రైతు పనిలో బాగా నలిగిన పిల్లను రైతులిండ్లకు యియ్యరు. కాలమెట్టొచ్చెనో సూడు. మేం తప్పు జెయ్యడం లే... మిరపనారును మెట్ట నేలల్లో నాటి దోసెడు నీల్లు పోసి బతికించాలని సూస్తాండం. బురద మల్లల్లో నాటి దాని పానం తియ్యాలనుకోవడం లే..."

సేద్దెగానికి పెళ్ళిగావాలంటే ఇన్ని అబద్ధాలాడాలా? ఇంతలావు అగచాట్లు పడాలా?

కుంటలు నిండి అలుగులు పారాల్సిన కాలం ఇది. కుంట గర్భమంతా నెర్రెలు కొట్టి ఉంది. పొదలన్నీ పచ్చటిగడ్డితో నిండి లోపల పందులు దాగున్నాయో, కుందేళ్ళు నక్కి ఉన్నాయో తెలీని పరిస్థితిలో ఉండాల్సింది. కాని పండి ఎండిన గడ్డి నేల వాలటం వల్ల, మేకల్లాంటి జీవాలు అటు ఇటు దారులు చేయటం వల్ల పొదలు పలుచబడి, వాటి మధ్యలోని చెట్ల మొదళ్ళు స్పష్టంగా కన్పిస్తూ రహస్యం లేకుండా ఉన్నాయి.

కుంటకింది పొలాల్లో పత్తి నాటి ఉన్నాడు ఓబులేసు. పైరు బావుంది గాని బోరులో నీళ్ళెండిపోవస్తున్నాయి. ఎలాగో అవస్థలు పడతున్నాడు. మోటారు వద్ద కన్ను కూరకుండా కాపలా కాసి ఒక్క నిమిషం కరెంటు వృధా పోకుండా మోటారు ఆడించి వచ్చే చారెడు నీళ్ళతోనే తడి అందించగలగటం వల్ల పైరు వాడిపోకుండా కాపాడగలుగుతున్నాడు. కరెంటు వచ్చింది తెలుసుకొని ఇంటి వద్ద నుంచి ఉరుకులు పరుగుల మీదొచ్చి మోటారు ఆడించేవాడయి ఉంటే పైరెప్పుడో ఎండిపోయి ఉండేది. ఓబులేసు అట్లా కాదు- ఎప్పుడూ చేలవద్దే ఉంటాడు.

అదే వాడి పెళ్ళికిప్పుడు అవరోధంగా మారింది.

పొద్దుగుంకి చీకటి పడుతుండటంతో కుంటలోని తుమ్మచెట్ల కొమ్మల్నిండా పావురాళ్ళు, బెళ్ళగోళ్ళు, ఇంకా రకరకాల పక్షులు వింత వింత గొంతుకలతో సందెవేళకు ప్రాణం పోస్తున్నాయి. ప్రతి సాయంత్రం ఇక్కడకు వచ్చి ఈ పక్షుల, మొక్కల ప్రపంచంలో కలిసిపోయి తన్మయుణ్ణవటం నాకు అలవాటుగా మారింది.

చీకటి పూర్తిగా అలముకొన్న తర్వాత ఇంటిదారి పట్టాను.

అందరి యువకుల్లాగా నాగరికతను అందుకోవటంలో ఓబులేసు బాగా వెనకబడి ఉన్నాడనే విషయం రెండు మూడు పెళ్ళి సంబంధాలు తప్పిపోయిన తర్వాత వాళ్ళు వీళ్ళు ఎత్తి పొడవటం వల్ల గానీ నర్సయ్యకు

తెలిసిరాలేదు. "పొలమూ ఇల్లూ తప్ప లోకం తెలవకుండా పెంచినా. తప్పు నాదేనేమో" అంటూ బాధపడ్డాడు.

"మోటార్ సైకిల్ కూడా లేకుండా పిల్లనెవుడిస్తాడు!" అని ఎవరో అన్నారని నా వద్దకొచ్చాడు ఏడాది క్రితం. "మీ ఉద్దేగస్తులది ఎవురిదెన్నా ఉంటే సూడు దొరా! పెద్దగా నలగకుండా రోంత సలీసుగా వచ్చే బండి సూసి ఇప్పీ..." అని అడిగాడు.

మోటార్ బైకు సమకూరింది.

ఇంకో పెళ్ళి తప్పిపోయిన తర్వాత సెల్‌ఫోన్ లేని సంగతి ఎత్తిపొడిచారని "ఏమన్నాగానీ ఒక సెల్లు కొనీ దొరా!" అంటూ వచ్చాడు.

ఒక్కో సంబంధం తప్పిపోయినప్పుడల్లా నాగరికతకు చిహ్నాలుగా భావించే వస్తువులు ఒక్కోటి అమరుతున్నాయి ఓబులేసు ఒంటి మీదా, ఇంటిలోపలా.

అయినా ఒకనాడు గొణుక్కొంటూ వచ్చాడు నర్సయ్య "అదేదో టీ... టీ సొక్కానా... ఆ... టీ సొక్కే... అది తొడుక్కొని టౌజరేసుకుని సెల్లు జేబులో పెట్టుకొని మోటార్ సైకిల్లో సుట్టాలింటికి పోయి ఒక్క పూటన్నా ఉండి రమ్మను దొరా! అక్క కాడికో, మేనత్తకాడికో, అవ్వ ఊరికో పోయి రమ్మను. సుట్టాల్ను సూసినట్టుంటది... తిరిగినట్టుంటది..." అంటూ బతిమాలాడు.

నేను ఓబులేసును పిల్చి హితబోధ చేశాను.

ఇంతగా ఎగదోసి చుట్టాలింటికి పంపినా మధ్యాహ్నానికే తిరిగి వచ్చేస్తాడు. అక్కడ ఓ పూట ఉండి, నలుగురి కళ్ళ బడి, తను నాగరికునిగా మారిన విషయం వాళ్ళు గ్రహించేలా ప్రవర్తించడు.

ఊరికి వచ్చేటప్పుడు పొలం వద్దే ఆగి ప్యాంటు షర్టు విప్పి బైకు మీద పడేసి, టవల్ చుట్టుకుని పొలం పని చేసిన తర్వాతే ఇంటి దారి పడతాడు.

ఓసారి అతన్ని చూట్టానికి వచ్చిన అమ్మాయి తరపు మనుషులు పొలం వద్దే అతని వేషాన్ని చూసి అట్నించటే వెళ్ళిపోయారట. నర్సయ్య నా వద్దకొచ్చి తల పట్టుక్కూచుని విషయమంతా చెప్పి వాపోయాడు.

నర్సయ్యది అచ్చమైన రైతు కుటుంబం. పొలము, పైరే వాళ్ళకు సమస్త లోకం. ఇంటి పట్టున ఒక్క నిమిషం కూడా ఉండేది లేదు. బర్రెల్ని, ఎద్దుల్ని, వెంట మేపుకునే తగరు పొట్టేళ్ళనూ తోలుకొని అందరూ పొలం వద్దకెళ్ళి సాయంత్రం దాకా అక్కడే పనిచేస్తూ గడుపుతారు. కూలీల మీద ఆధారపడకుండా ఎంత పనైనా ఓపిగ్గా చేసుకుంటారు. కరెంటు మోటారు వద్ద తెల్లార్లూ మేలుకొని అయినా మడవ కడతారు. మా ఊర్లో చాలామంది రైతులు కూడా ఇలాగే కష్టపడుతుంటారు గాని

"మోటార్ సైకిల్ కూడా లేకుండా పిల్లనెవుడిస్తాడు!" అని ఎవరో అన్నారని నా వద్దకొచ్చాడు ఏడాది క్రితం. "మీ ఉద్దేగస్తులది ఎవురిదెన్నా ఉంటే సూడు దొరా! పెద్దగా నలగకుండా రోంత సలీసుగా వచ్చే బండి సూసి ఇప్పీ..." అని అడిగాడు నర్సయ్య. మోటార్ బైకు సమకూరింది.

ఇంకో పెళ్ళి తప్పిపోయిన తర్వాత సెల్‌ఫోన్ లేని సంగతి ఎత్తిపొడిచారని "ఏమన్నాగానీ ఒక సెల్లు కొనీ దొరా!" అంటూ వచ్చాడు.

ఒక్కో సంబంధం తప్పిపోయినప్పుడల్లా నాగరికతకు చిహ్నాలుగా భావించే వస్తువులు ఒక్కోటి అమరుతున్నాయి ఓబులేసు ఒంటి మీదా, ఇంటిలోపలా.

నర్సయ్య కుటుంబమంత అంకితభావం కలిగిన రైతులు అరుదు. ఈ కష్టం చూసే మా ఊరి యువకులకు పిల్లనివ్వాలంటే వేరే ఊరి వాళ్ళు సంకోచిస్తారు. వీళ్ళ పనిని చూసి ఏ ఆడపిల్ల తండ్రికయినా భయమేస్తుంది. అంతే కాదు ఒంట్లో పిడికెడు కండ కూడా లేకుండా ఎప్పుడూ ఉరుకులు పరుగుల మీద నడిచే మా ఊరి ఆడవాళ్ళను చూసి భవిష్యత్తులో తమ కూతుర్ల ఆకారాన్ని ఊహించుకొని ఊరికొక దండం పెట్టి వెళ్ళిపోతారు.

ఏదేమైనా ఓబులేసుకు పెళ్ళి కుదరటం నాకయితే చాలా సంతోషంగా ఉంది. నర్సయ్య యితే మహా

ఆనందపడుతున్నాడు. అతని మాటల్లోనే చెప్పాలంటే 'బో కుశాలగా' ఉన్నాడు. రోజూ ఓసారన్నా వచ్చి పెళ్ళి ఎలా చేయాలో నాతో చర్చించి పోతున్నాడు.

రెండ్రోజుల తర్వాత రాత్రి అన్నాల వేళకు ముందే వీధెంట ఎవరివో అరుపులు వినిపించాయి. దగ్గరకొచ్చేసరికి నర్సయ్య గొంతులా అన్పించింది.

అతని భార్య గొంతు కూడా తోడయినట్టుంది.

నేను లేచి పంచలోకి నడిచేసరికే మా ఇల్లు దాటి ఎగువీధి కేసి రవరవ నడిచిపోతన్నారు. ఎవరి మీదో కేకలేస్తున్నారు. తిడుతున్నారు. 'కాల్లుసేతులు యిర్సి మంచంలో కూలేస్తే గాని మర్యాదగా ఉండ'దని అరుస్తున్నారు. "ఏం పని ఈ నా కొడుక్కు? అదే పనిగా పోయి సెప్పె. మా కండ్ల దుమ్ముగొట్టె..." అంటూ వీధి మలుపు తిరిగారు.

నాకేమీ అర్థం కాలేదు.

అప్పటికే గుంపులు గుంపులుగా వీధుల్లోకి వస్తున్న జనాన్ని అడిగాను.

వాళ్ళకూ తెలీదట.

కొంతసేపటికే పై వీధిని 'గూ...బే...' అని అరుపులు.

ఆడా మగా జనాలంతా అటుకేసి పరుగెత్తారు.

నేను కూడా దేవాలయం మలుపు దాకా వెళ్ళాను.

ఎగువీధిన మోపురోళ్ళ ఇంటికాడ దుబ్బెంగటన్న పైనబడి దబాగుబా పిడిగుద్దులు గుద్దాడుట నర్సయ్య. జనాలు నర్సయ్యను పక్కకు లాగారుట.

'ఆడపిల్ల గల్లోల్లకు ఏమేమో జెప్పి పిల్లనియ్యకుండా జేసి తమ కొంప కూల్చాడనీ, తమ ఉసురుగొట్టుకొని చస్తాడనీ' ఆలుమగలిద్దరూ దుబ్బెంగటన్నను నోటికొచ్చినట్టు తిట్టి వెనుదిరిగారట.

వీధెంట కూడా తిట్టుకొంటూనే వెళ్ళారు.

అసలు విషయం ఏమిటంటే- పెళ్ళి కూతురు సంబంధీకులు ఎక్కడో ఎదురుపడితే, ఓబులేసు పనితనాన్ని గురించీ సేద్యగానితనాన్ని గురించీ వొగిరించి వొగిరించి చెప్పాడుట దుబ్బెంగటన్న. వాడి గొర్రు తోలే పనితనాన్ని గురించీ, నిమిషం కూడా ఊరకుండకుండా పొలం పనులు చేసే ఓపికదనాన్ని గురించీ గొప్పగా చెప్పాడుట. ఇంకా ఈనాటికీ ఎద్దులతో వ్యవసాయం చేసే తన తమ్ముని కొడుకు రైతుదనాన్ని గురించి ఆకాశమంత ఎత్తు పొగిడి మీసాలు దువ్వుకొన్నాడుట. దాంతో వాళ్ళు భయపడిపోయి సంబంధాన్ని వదులుకొంటున్నట్టు కబురు పంపారుట.

అందుకే కోపాన్ని తట్టుకోలేక అన్నమీద దాడిజేసి వెళ్ళాడు నర్సయ్య.

తమ్ముని చేత దెబ్బలు తిని ఏడ్చుకొంటూ మా ఇంటి ముందు



అరుగుమీదకొచ్చి కూచున్నాడు దుబ్బెంగటన్న.

"నేనేం జెప్పినా! పిల్లోడు తాగుబోతో, తిరుగుబోతో, సెడ్డనాకొడుకో అని సెప్పిన్నా? మంచి సేద్దెగాడని జెప్పినా. అదీ తప్పేనా? మావోడు గొర్రు తోలితే ఈనె జీల్చినట్టు సాల్లు కనబడ్తాయని సెప్పినా. అయవారు రూల్లకట్టెతో గీతలు గీసినట్టుంటాయని సెప్పినా. పనిమంతుడని సెప్పినా. అదీ తప్పేనా? సూడు... గొడ్డును బాదినట్టు ఎట్ట బాదిండో..." అంటూ అక్కడున్న నారాయణకు వీపు చూపించి ఏడ్చాడు.

అప్పుడే అటుగా వచ్చిన గురయ్య అన్నాడు "మొన్ననే జెప్పినా నీకు- ఆ మాట అనగాకురా నాయాలా అని. యిన్నెవా?"

"నేనేం తప్పన్నె మామా? ఎద్దల్ను కన్నకొడుకుల్ని సూసుకున్నెట్టు సూసుకుంటాడని అన్నే. చేలు పైరు దప్ప వానికి ఏ లోకమూ పట్టదని అన్నే. అదీ తప్పేనా?" గొంతు జీరవోయింది దుబ్బెంగటన్నకు.

"అంతకన్నా తప్పుడు కూతలుండాయా ఈ కాలంలో?" అరిచినట్లుగా అన్నాడు

"బండిమీద నాలుగు కూరగాయలు పెట్టుకొని అమ్ముకొనే వానికయినా పిల్లనిస్చాండరు. గుడ్డలమూట సైకిల్ మీద కట్టుకొని ఊరూరా దిరిగే వానికయినా, యిండ్లిండ్లూ దిరిగి పాలు పోయించుకొని టౌన్లో అమ్ముకొనే వానికయినా, పూలో పండ్లో సెనక్కాయలో దోసిత్తనాలో కడాకు సెరుగ్గడెలు అమ్ముకొనే వానికయినా సరే- పెండ్లాన్ని గడపమాను దాటనీకుండా సాకుతాడని పిల్లనిస్చాండరు గాని- అవన్నీ పండించే రైతు, తనతో బాటు పెండ్లాన్ని గూడా అలివిగాని కష్టపెట్టి పన్జేయిస్చాడని గాదూ సేద్దెగానికి పిల్లనియ్యంది..." ఆయన గొంతులో బాధ సుడులు దిరిగింది.

గురయ్య. "అట్లజెబుతే పిల్లనిచ్చేదెవుడు? ఏం... నోర్మూసుకుని మర్యాదగా కూకోనుండలేవా? నీ నోటి జిల ఆ పిల్లోని పెండ్లి జెడగొట్టె... ఆ కూతో ఈ కూతో కూసి పెండ్లి కుదిర్చిన మేమంతా తప్పున్నాయాండ్లమైతిమి."

"ఎంత పాపిస్టి కాలమొచ్చె దేవుడా!" రెండు చేతులు మోడ్చి పైకెత్తి ఊపుతూ అన్నాడు దుబ్బెంగటన్న. "లోగడ నన్ను కాడికి బొమ్మంటే సపిస్చే పోకపోతిని. ఎద్దుల్ను సూస్చే సాలు దూరదూరంగుంటి. అయితే నాట్లూ కలుపులూ తవ్వకాలూ కోతలూ ఆడోల్ల కంటే పనితనంగా సేస్చాంటి. ఆ రోజుల్లో నేను సేద్దెగాన్ని కాదని నాకు పిల్లనిచ్చేటోడు లేకపాయె. ఇప్పుడు మా ఓబులేసుగాడు మంచి సేద్దెగాడని సెబుతే వానిగ్గూడ పిల్లనిచ్చేటోడు దొరక్కపాయె... కాలమెంత మారిపోయెరా దేవుడా!" అరుగు మీద కూర్చుని ఏడుపు గొంతుతో దీర్ఘాలు తీస్తున్నాడు.

అక్కడున్న వాళ్ళందరి కళ్ళూ చెమర్చాయి.

"విచిత్రమైన కాలమే..." గురయ్య అన్నాడు. "బండిమీద నాలుగు కూరగాయలు పెట్టుకొని అమ్ముకొనే వానికయినా పిల్లనిస్చాండరు. గుడ్డలమూట సైకిల్ మీద కట్టుకొని ఊరూరా దిరిగే వానికయినా, యిండ్లిండ్లూ దిరిగి పాలు పోయించుకొని టౌన్లో అమ్ముకొనే వానికయినా, పూలో పండ్లో సెనక్కాయలో దోసిత్తనాలో కడాకు సెరుగ్గడెలు అమ్ముకొనే వానికయినా సరే- పెండ్లాన్ని గడపమాను దాటనీకుండా సాకుతాడని పిల్లనిస్చాండరు గాని- అవన్నీ పండించే రైతు, తనతో బాటు పెండ్లాన్ని గూడా అలివిగాని కష్టపెట్టి పన్జేయిస్చాడని గాదూ సేద్దెగానికి పిల్లనియ్యంది..." ఆయన గొంతులో బాధ సుడులు దిరిగింది.

దుబ్బెంగటన్న ఇంకా ఏడుస్తూనే ఉన్నాడు.

జరుగుతున్న విషయాన్ని ఎలా విశ్లేషించుకోవాలో అర్థం కావటం లేదు.

కొడుకును నాగరీకునిగా మారిస్తేనన్నా పిల్లనిస్తారేమోనని ఎంతగా తాపత్రయపడ్డాడనీ నర్సయ్య.

నాగరికత అంటే మోటార్ బైకులో తిరగటం, స్మార్ట్ ఫోన్ చేతబట్టటం, టీ షర్ట్, ప్యాంటు తొడగటం, టీవీలు, మిక్సీలు సమకూర్చుకోవటం... ఇవేవీ కాదనిపిస్తోంది జరిగిన సంఘటనల్ని పరిశీలిస్తే.

నర్సయ్య లాగే నేను కూడా ఇది నాగరికతకు సంబంధించిన సమస్యగానే భావించాను గాని శ్రమకు సంబంధించినదిగా ఊహించలేదు. 'శ్రమకు దూరం కావటమే నాగరికత' అనే భావన జనాల్లో వ్యాపించిన విషయం పసిగట్ట లేకపోయాను.

తర్వాత వారం రోజులకు నర్సయ్య నా వద్దకొచ్చాడు.

"పిల్లోన్ని బెంగులూరు పంపిస్చాండ దొరా!" అన్నాడు.

'ఎందు'కన్నట్టుగా చూశాను.

"ఎద్దుల్ను అమ్ముతాండ. సేతికింద ఎదిగొచ్చిన నాలుగు పొట్టేలు తగురుల్ను గూడా అమ్ముతాండ. వాడూ యీడూ యియ్యాల్సున్న లెక్క అడిగిపెట్టినా. సాలకుంటే నీయట్టాంటి మారాజు కాడ అప్పుదీసుకొని అయినా వాన్ని బెంగులూరు పంపించాల."

విషయమేమిటో చూచాయగా అర్థమవుతూ ఉంది.

"ముప్పయి మందికి సరిపోయే పి.జి దొరికిందెంట. మా అల్లుని సుట్టమే మాట్లాడి పెట్టిండు" అంటూ తలొంచుకున్నాడు.

మా పల్లెల్లో దాదాపు సగానికి పైగా రైతు కుటుంబాలు బెంగలూరు, పూణె నగరాలకు వలసవెళ్ళాయి. అక్కడ 'పేయింగ్ గెస్ట్' పేరిట హాస్టల్స్ తెరిచి ఒంటరి సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్ని, విద్యార్థుల్ని చేర్చుకొని నడుపుకొంటున్నారు. నెలకు పదో పాతికో మిగిల్తే, వ్యవసాయం కంటే మేలేగదా అని కాలం వెళ్ళదీస్తున్నారు. కొందరేమో నష్టాలకు తట్టుకోలేక కన్నీళ్ళతో ఇళ్ళకు తిరిగి వస్తున్నారు.

ఓబులేసు బతకలేక బెంగులూరు వెళ్ళటం లేదు. పెళ్ళికాక పోతున్నాడు. కష్టం చేతకాక వెళ్ళటం లేదు. పెళ్ళాన్ని కష్టపెట్టకుండా సాకగలననే భరోసా ఇచ్చేందుకు పోతున్నాడు. ఆడపిల్లల్ని సోమరులుగా సాకటం నాగరికతగా భావించే తండ్రుల కోసం పోతున్నాడు.

....

రచయిత సెల్ : 94412 87865

ఇవీ వచ్చాయి

రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు
రచన : మాదిరాజు గోవర్ధనరావు
పేజీలు : 248
ప్రతులకు : 94402 64336

భగత్‌సింగ్
రచన : ఎం.వి.ఆర్. శాస్త్రి
పేజీలు : 294, **వెల :** రూ.200
ప్రతులకు : 94412 57961

శ్రీకృష్ణదేవరాయలు
రచన : యస్.డి.వి. అజీజ్
పేజీలు : 96, **వెల :** రూ.100
ప్రతులకు : ఎస్. అబ్దుల్ అజీజ్, 46/634, బుధవారపేట, కర్నూలు-2.

రాణి చిన్నాదేవి(ఉత్కళ రాజపుత్రిక)
రచన : ముప్పల రామసుబ్బయ్య
పేజీలు : 136, **వెల :** రూ.60
ప్రతులకు : 89782 61496

ఆయుధం (నవల)
రచన : టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి
పేజీలు : 264, **వెల :** రూ.180
ప్రతులకు : అన్ని పుస్తక కేంద్రాలు

తెలుగు భాషా చైతన్యోద్యమం
రచన : ఎ. రవీంద్రబాబు
పేజీలు : 110, **వెల :** రూ.116
ప్రతులకు : 94407 90882

అతీంద్రియ కథలు
(అనువాద కథలు)
పేజీలు : 144, **వెల :** రూ.145
ప్రతులకు : 98490 22344

జెన్ & సూఫీ కథలు
పేజీలు : 140, **వెల :** రూ.145
తెలుగు: మల్లాది వెంకటకృష్ణమూర్తి
ప్రతులకు : 040-27612928

నా రణం మరణం పైనే
రచన : డా. సి. నారాయణరెడ్డి
పేజీలు : 212, **వెల :** రూ. 200
ప్రతులకు : నవచేతన, నవోదయ

గవాయి
రచన : ఆవునూరి సమ్మయ్య
పేజీలు : 308, **వెల :** రూ.225
ప్రతులకు : 98491 88633

కొత్త పుస్తకాలు



కవిత్వపు నది పుట్టిన గొంతుక

నిర్బంధ కాలంలో కూడా రాజ్యాన్ని ధిక్కరించగల ధీర కవిత రాసిన కవి బొజ్జా తారకం. దళిత హక్కుల ఉద్యమదారుల్లో ఆయన నాటిన బీజాలు, పూయించిన ఆలోచనలు ఫలవంతమై నేటికీ కొత్త చివుర్లు తొడుగుతూనే ఉన్నాయి. ఎమర్జెన్సీ కాలంలో అరెస్టయి ఏడాదిపాటు జైలు జీవితం అనుభవించారాయన. ఆ సమయంలో రాసిన కవితలే 'నది పుట్టిన గొంతుక'గా వచ్చాయి.

"చూడు అపుడెవడో/ పరాయివాడొచ్చి/ ఏదో చేస్తున్నాడని/ ఎగరగొడితే/ మనవాడొచ్చి ఏమి/ చేస్తున్నాడో చూడు!/ మనల్ని నంజుకు తింటున్నాడు/ వాడు విడిచిన చెప్పుల్లోనే/ కాళ్ళుపెట్టి తిరుగుతున్నాడు..." (ఓ నా దేశ ప్రజలారా...) అని జరుగుతున్న తంతుని ఎండగట్టారు బొజ్జా తారకం. "నా గురించి కథలు లేవు/ గాథలు లేవు/ నాకై కవిత లేదు/ నాకు చరిత లేదు/ నాలుగు వేదాలలోంచి నాలుగు పాదాల లోంచి/ నన్ను తొలగించారు/ కట్టలోంచి జారిన కట్టెలా/ ఒక్కణ్ణే ఎక్కడో ఎండిపోయాను..." (నేను అస్పృశ్యుణ్ణి) అంటూ కుల చైతన్యంతో సూటిగా మాట్లాడి ఓ కుదుపు కుదిపారు. 'వాళ్ళేదో చెబుతున్నారు', 'అర్ధనారీశ్వరుడు' వంటి కవితలు సొసైటీకి సంబంధించి, జెండర్‌కు సంబంధించి తారకం దృక్పథాన్ని పట్టిచూపుతాయి. సామాజిక విషయాలను పట్టించుకున్న పాపానికి... తన వాళ్ళకు దూరంగా ఎక్కడో ఒంటరి జైలుగదిలో శిక్ష అనుభవించవలసి వచ్చినపుడు... "నీతో చెప్పనే లేదు..." అన్న ఆవేదనాపూరిత వాక్యం ఆయనలో ప్రభవించింది. అదే ఈ కవిత్వం అంతటికీ చుక్కానిలా తోవచూపింది. నది పుట్టిన గొంతుకగా ఒక రూపం తీసుకుంది. 1980ల నాటి పరిస్థితులకు, పరిణామాలకు బొజ్జా తారకం కవిత్వం ఒక ప్రమాణంగా నిలుస్తుంది.

- ఒమ్మి రమేష్‌బాబు

నది పుట్టిన గొంతుక, బొజ్జా తారకం
పేజీలు : 88, **వెల :** రూ. 60, **ప్రతులకు :** హైదరాబాద్ బుక్ ట్రస్ట్

మనకు తెలియని కథలు, గాథలు

ఒకప్పుడు విశాలాంధ్రంలో ఉన్న ప్రముఖుల గురించి, వారి వైశిష్ట్యం గురించి, వారి సామాజిక సేవల గురించి చాలా మందికి తెలియదు. తెలుగు పత్రికా రంగానికి మూలపురుషుల్లో ఒకరైన ఆవటపల్లి నారాయణరావు అటువంటి వారిలో 88 మంది మహామహులను ఎంచుకుని 'విశాలాంధ్రము' గ్రంథాన్ని రూపొందించారు. చెన్నపట్నం నుంచి బరంపురం దాకా ఉన్న ఈ 88 మందిలో ఆయనకు బాగా పరిచయమైనవారు కూడా ఉన్నారు. దేశాభిమానం, మానవీయ కోణం, చక్కని నాటకీయత, తెలుగు శైలి వగైరాల కలగలుపు ఈ కథనాలు. జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి కథనంలో పొందుపరిచిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఉదంతం చదివితే చాలు, నారాయణరావు ప్రత్యేక శైలి ఏమిటో అర్థమైపోతుంది. మల్లాడి సత్యలింగం నాయకర్ కథనం కూడా హృదయాన్ని ద్రవింపజేస్తుంది. ఇవన్నీ కూడా స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం లేని వ్యక్తుల, సంఘటనలే కాక, స్వాతంత్ర్యానికి ముందు రోజుల నాటి కథనాలే కావడం విశేషం. ఇందులో వివిధ రంగాలకు చెందిన ఒక్కొక్క ప్రముఖుడి గురించి చదువుతుంటే, ఆ ప్రముఖుడి మీదే కాదు, రచయిత మీద కూడా గౌరవం వంద రెట్లు పెరుగుతుంది.

ఇందులో పలువురి పేర్లు తెలిసినవే అయినా, వారి వివరాలు చాలా మంది తెలుగువారికి తెలిసి ఉండకపోవచ్చు. అలాగే, పలువురు తెలియనివారిని గురించిన వివరాలను కూడా ఇందులో పొందుపరిచారు. ఈ 88 మందిలో సాహిత్యం, సేవ, రాజకీయం, పాలన, సాంస్కృతికం, రంగస్థలం, విద్య వంటి అనేక రంగాలకు చెందిన ప్రముఖులున్నారు. వారి కథనాలన్నీ చాలావరకు ఇంతకు మునుపు విని ఉండనివే. ఇందులో కొందరు నారాయణరావుకు సన్నిహితులు కావడం వల్ల, వారికి సంబంధించిన ఆంతరంగిక విశేషాలు కూడా చదువరుల ముందుంచడానికి అవకాశం కలిగింది. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్‌వారు ప్రచురించిన ఈ గ్రంథాన్ని ఈ తరంవారే కాకుండా ముందు తరాల వారు కూడా తప్పనిసరిగా చదవవలసిన అవసరం ఉంది.

- జి. రాజశుక

విశాలాంధ్రము, ఆవటపల్లి నారాయణరావు
పేజీలు: 280, **వెల:** రూ.250
ప్రతులకు: నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్; విశాలాంధ్ర బుక్‌హౌస్, విజయవాడ

'వే'కెన్సీ' కాలమ్‌లో వచ్చిందీ ప్రకటన. ఇచ్చింది న్యూయార్క్‌లో నివసిస్తోన్న అమండా గ్రీన్. దానికి ముందు అసలీ టార్టాయిస్ వాకర్ అంటే ఏమిటో ముందు తెలుసుకుందాం. విదేశాల్లో సంపన్నులు సహజంగా తమ పెంపుడు కుక్కలను వాకింగ్‌కి తీసుకెళ్లడానికి 'డాగ్ వాకర్'ని అప్పాయింట్ చేసుకుంటారు. అమండా మేడమ్ ఓ తాబేలును పెంచుకుంటోంది. మొదట్లో ఆవిడ దాన్ని సెంట్రల్ పార్క్‌కి తానే వాకింగ్‌కి తీసుకెళ్లేది. కానీ తర్వాత కుదరకపోవడంతో మానేసింది. కానీ తాబేలుకి వ్యాయామం ఎలా? దాంతో జంతు ప్రేమికులైన వ్యక్తులెవరైనా తన పెట్ టార్టాయిస్‌ని వాకింగ్‌కి తీసుకెళ్లే జాబ్‌లో చేరతారా? అని ప్రకటన ఇచ్చింది. టార్టాయిస్‌ని వాకింగ్ తీసుకెళ్లిన పూర్వ అనుభవం అవసరం లేదని కూడా ప్రకటించింది. దాంతో ఆ ప్రకటనకు అనూహ్య స్పందన వచ్చింది. ఖండాలు దాటి ఆస్ట్రేలియా నుంచి కూడా ఆ జాబ్‌కు దరఖాస్తులు వచ్చి పడ్డాయి. అదేమీ ఫుల్‌టైమ్ జాబ్ కాదు. వారానికి ఆరు పనిగంటలు మాత్రమే ఉండే జాబ్. అయినా చాలామంది అప్లై చేసుకున్నారు. విడ్డూరంగా లేదూ.. ఇవన్నీ ఒక్క అమెరికాలోనే సాధ్యమేమో!

టార్టాయిస్ వాకర్ కావలెను!

